# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 బుధవారం 26 ఫిబ్రవరి2025

DIGITAL EDITION









# బండి సంజయ్ పద్ధతి మార్చుకో

ప్రజా గొంతుక డెస్క్ ప్రతి అంశంలోనూ.. దేశానికి, పాకిస్తాన్కు, హిందువులకు– ముస్లిములకు ముడిపెట్టడం.. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ మతవిద్వేషాలు రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్.. ఇకనైనా పద్ధతి మార్చుకో.. దిగజారుడు మాటలు మానుకో..' అని టీపీసీసీ చీఫ్ మహేష్కుమార్గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తన అభ్యర్థిని పెట్టకుండా బీజేపీకి మద్దతుగా నిలుస్తోందని, పదేండ్లుగా ఆ రెండు పార్టీల మధ్య ఉన్న చీకటి లోపాయికారి ఒప్పందం మరోమారు బయటపడిందని అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యా లయంలో మంగళవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. బీసీ బిడ్డగా తమరికి కేంద్రంలో స్థానం రావడం తమకు సంతోషంగా ఉందని, ఆ బాధ్యతను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వర్తించాల్సింది పోయి.. మళ్లీ పాత పద్ధతిలోనే హిందూ ముస్లిం, ఇండియా– పాకిస్తాన్ అంటూ మాట్లా డటం సిగ్గుచేటన్నారు. దుబాయ్ లో పాకిస్తాన్తో మ్యాచ్లో ఇండియా గెలిస్తే.. అది బీజేపీ గెలిపించినట్టు మాట్లాడటం విడ్డూరంగా ఉందనరు. పట్టభద్రుల ఎన్నికలు అంటేనే రాష్ట్ర స్థితిగతులు, రాష్ట్ర అంశాలను అవగాహన చేసుకుని ఓటు వేసే అంశమని చెప్పారు.

# భాషా యుద్ధానికి మేం సిద్ధం


ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే త్రీ? లాంగ్వేజ్ పాలసీకి తాము వ్యతిరేకమని మరోసారి స్పష్టం చేశారు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్. తమపై హిందీ బాషను బలవంతంగా రుద్దాలనే ప్రయత్నం జరుగుతోందని స్టాలిన్ మండిపడ్డారు.అవసరమైతే మరో భాషా యుద్ధానికి తమిళనాడు సిద్ధంగా ఉందని హెచ్చరించారు స్టాలిన్. కేంద్ర ప్రభుత్వం నూతన లాంగ్వేజ్ పాలసీపై మీడియా అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా స్టాలిన్ ఘాటుగా స్పందించారు. ' మాపై హిందీని రుద్దాలనే యత్నం జరుగుతోంది. ఇది వద్దని బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి చెబుతూనే ఉన్నాం. ఇందుకోసం మరో భాషా పోరాటానికైనా తమిళనాడు ప్రజలు సిద్ధం' అని స్టాలిన్ పేర్కొన్నారు.





# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసింది.ఏపీలో 3, తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల కు ఈ నెల 3న నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. అలాగే ఈనెల 8, 9 తేదీల్లో ప్రభుత్వ సెలవు కావడంతో ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలించారు. 13న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగిసింది. దాదాపు 25 రోజుల పాటు కొనసాగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బీజేపీ, కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రచారం కొనసాగించారు. ఈ రోజు సాయంత్రం నాలుగున్నర గంటలకు ప్రచార సమయం ముగియడంతో.. ఎక్కడికక్కడ మైకులు మూగబోయాయి.



# ఇంటర్ హాల్ టికెట్లు విడుదల

# ఆన్ లైన్ లోనే సీఎంఆర్ ఎఫ్ దరఖాస్తులు

ప్రజా గొంతుక డెస్క్ ఆన్ లైన్ లోనే సీఎంఆర్ ఎఫ్ దరఖాస్తులు:తెలంగాణలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు తమ నియోజకవర్గంలోని ప్రజల తరపున ప్రభుత్వానికి సిఫారసు చేస్తారు.తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు పూర్తిగా ఆన్లైన్ ద్వారా మాత్రమే స్వీకరించబడతాయిఅధికారిక వెబ్సైట్: ద్వారా దరఖాస్తు చేయాలి.కావాల్సిన డాక్యుమెంట్లు:ఆధార్ కార్డ్: దరఖాస్తుదారుడి ఆధార్ కార్డ్ కాపీ (తప్పనిసరి).ఫొటో: దరఖాస్తుదారుడి ఇటీవలి పాస్పోర్ట్ సైజ్ ఫోటో.ఆదాయ ధ్రువీకరణ పత్రం: ఒరిజినల్ ఇ–ఆదాయ సర్టిఫికేట్ లేదా తక్కువ ఆదాయం ఉన్నవారికి అర్హత ఉంటుంది.బ్యాంక్ ఖాతా వివరాలు: దరఖాస్తుదారుడి బ్యాంక్ ఖాతా నంబర్, ఐ ఎఫ్ ఎస్ సికోడ్, బ్యాంక్ పేరు (సహాయం నేరుగా ఖాతాకు జమ చేయబడుతుంది).వైద్య బిల్లులు (వైద్య సహాయం కోసం అయితే):ఒరిజినల్ మెడికల్ బిల్లులు లేదా ఆసుపత్రి నుంచి చికిత్సకు సంబంధించిన ఎస్టిమేట్.డిశ్చార్జ్ సమ్మరీ (చికిత్స పూర్తయిన తర్వాత).ఆధార్ కార్డ్ లేదా రేషన్ కార్డ్: కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉందని రుజువు చేయడానికి (ఐచ్ఛికం, కానీ అవసరమైతే అడగవచ్చు).వైద్య సంబంధిత సర్టిఫికేట్: ప్రభుత్వ ఆసుపత్రి లేదా గుర్తింపు పొందిన ఆసుపత్రి నుంచి వైద్య సమస్యను వివరించే సర్టిఫికేట్.ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ సిఫారసు లేఖ (ఐచ్ఛికం): కొన్ని సందర్భాల్లో స్థానిక ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ నుంచి సిఫారసు లేఖ కావాల్సి ఉంటుంది.

# వైసీపీని అధికారంలోకి రానివ్వం..



ప్రజా గొంతుక డెస్క్ కూటమిలో జనసేన, టిడిపి మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. ఫలితంగా ఆ రెండు పార్టీలు మాకు మేమే.. మీకు మీరే అన్నట్టుగా వ్యవహరించబోతాయి. పవన్ కళ్యాణ్ ద్వారా బిజెపి గేమ్ మొదలు పెడుతుంది. టిడిపినిఇరకాటంలో పడేస్తుందని" ఇటీవల ఓ వర్గం మీడియా రాయడం మొదలుపెట్టింది. అయితే వీటిపై నిన్నటి వరకు టిడిపి, జనసేన నేతలు స్పందించలేదు. అయితే మంగళవారం జరిగిన శాసనసభ సమావేశంలో పవన్ కళ్యాణ్ స్పందించారు. " నన్ను తిట్టినా కొట్టినా.. 15 సంవత్సరాలు కూటమి ఏపీలో అధికారంలోకి వస్తుంది. ఇందులో ఎటువంటి అనుమానం లేదు. గవర్నర్ కు గౌరవం ఇవ్వని పార్టీ శాసనసభలోకి ప్రవేశించకూడదు. అధికారంలోకి అసలు రాకూడదు. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మేము కలిసే ఉంటాం. కలిసే ప్రయాణం సాగిస్తాం. ఒకటి కాదు, రెండు కాదు 15 సంవత్సరాలపాటు ఈ ప్రయాణాన్ని కొనసాగిస్తాం. ఇందులో నాకు ఎన్నో అవమానాలు ఎదురయ్యాయి. ఎన్నో తిట్లు భరించాను. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నాను. అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున నేను పోరాడుతూనే ఉంటాను. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే ఉంటానని" పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. పవన్

# గణితం అండ్ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో సిద్ధార్థ విద్యార్థుల అపూర్వ ప్రతిభ:

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి
( ప్రజా గొంతుక న్యూస్ ) , 25 ఫిబ్రవరి 2025.



శ్రీనివాస్ రామానుజన్ రాష్ట్రస్థాయి గణిత సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జిల్లా స్థాయిలో పథకాలను సాధించినట్లు పాఠశాల చైర్మన్ శ్రీ కంది గోపాల్ రెడ్డి తెలిపారు. హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి పి. శశాంక్ గణితంలో రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు, ఐదవ తరగతి విద్యార్థి ఇ.లక్ష్మీ త్రిపుర రాష్ట్ర స్థాయి 6వ ర్యాంక్ మరియు ఎనిమిదవ తరగతి విద్యార్థి జీ.సిద్ధార్థ గణితంలో జిల్లా 2వ ర్యాంకు, ఏడవ తరగతి విద్యార్థి కే.ఆది ముఖేష్ సైన్స్లో జిల్లా 3వ ర్యాంక్ మరియు జిల్లాస్థాయి కన్సోలేషన్ విభాగంలో ఎ.సంతోష్, ఎమ్.ధరణి ప్రియ, ఎమ్.సింధు, ఎస్ .జస్వంత్ పి.వైశాలి, వి.శ్రీజ ఉత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ శ్రీ కంది గోపాల్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఏ కరుణాకర్ రెడ్డి మరియు ఎస్.ఆర్.ఎఫ్ కోఆర్డినేటర్ వల్ల వేణు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారిని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 25,కొండమల్లేపల్లి.

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో జరిగిన ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించడానికి వెళ్తున్న సందర్భంగా నేడు దేవరకొండ పట్టణ పరిధిలోని ఐ.బి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారు.వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ పాల్గొన్నారు.

# యువత స్వయం శక్తితో ఎదగాలి. మాజీ జెడ్పిటిసి పసునూరి యుగంధర్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 25,కొండమల్లేపల్లి.




కొండమల్లేపల్లి పట్టణం సాగర్ రోడ్ లో ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా యం డి లతీఫ్ నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ బైక్ బజార్ ని కొండమల్లేపల్లి మాజీ జడ్పిటిసి పసునూరి యుగంధర్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యువత ఎక్కువ సంఖ్యలో ఉండడం వలన గవర్నమెంట్ జాబ్ గురించి మాత్రమే ఆలోచించకుండా ఇలా స్వయం శక్తితో సొంత వ్యాపారాలు పెట్టుకొని జీవితంలో ముందుకు సాగాలని ఆయన సూచించారు. చదువుతోపాటు ఇలాంటి వ్యాపార రంగాలలో కూడా యువత ముందడుగులు వేయాలని కోరుకుంటున్నా అని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నవారు. వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు. మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విప్పలపల్లి జితేందర్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మంగ్యా నాయక్. సురేందర్ రెడ్డి. బావుండ్ల సాయి. ఫయాజ్. గిరి. మురళి. కొర్ర నాగరాజు నాయక్ ఏ వన్ బేకరీ సురేష్.భాను.వెంకటేష్.సతీష్.లింగం కొండమల్లేపల్లి యువత మరియు తదితరులు పాల్గొన్నారు

# అనాలోచిత నిర్ణయాల వల్లే జనానికి నీటి కష్టాలు

–ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆగ్రహంవాటర్ ట్యాంకర్ యజమానుల సమస్యలపై చర్చలు..
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ నియోజకవర్గం




– నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో తమ సమస్యలను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దృష్టికి తీసుకెళ్లిన ట్యాంకర్ల యాజమానులు,డ్రైవర్లు – కొత్త ఆంక్షలతో ప్రభుత్వం వేధిస్తోందని, అందువల్లే నీటి సరఫరాను ఆపేశామని డ్రైవర్లు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. – ట్యాంకర్ల యజమానులు, డ్రైవర్ల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వెంటనే అధికారులతో మాట్లాడారు. – ప్రభుత్వానికి, అధికారులకు ముందు చూపులేకపోవడం వల్లే నీటి కొరత ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు– మోటార్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి తేవడం, ట్యాంకర్లకు అదనంగా ఫీజులు కట్టాలని బెదిరించడం ఏంటని నిలదీశారు. – పైగా ట్యాంకర్ల యజమానులు వేల రూపాయల డిపాజిట్లు కట్టాలని ఆంక్షలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. – వేసవి పెరిగి నీటి కొరత ఏర్పడిన ఈ సమయంలో ఈ ఆంక్షలు ప్రజలకు మరిన్ని నీటి కష్టాలకు కారణం అవుతోందన్నారు. – ప్రభుత్వం, అధికారులు ముందుచూపుతో వ్యవహరిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. – ప్రభుత్వం నీటిని సరఫరా చేయకపోగా ప్రజలకు ప్రైవేట్ ట్యాంకర్లు అందుబాటులో లేకుండా చేయడం దారుణమని మండిపడ్డారు.– ప్రభుత్వం చేయలేని పనిని ట్యాంకర్లు చేస్తుంటే అడ్డుకోవడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. – వెంటనే ట్యాంకర్లపై ఒత్తిడి మానేసి ప్రజల నీటి కష్టాలను తొలగించాలని సూచించారు.





# ప్రజా గొంతుక రిపోర్టర్ నక్కలశ్రీనివాసరావు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

అశ్వాపురం మండలం మొండికుంట మల్లెల మడుగు ఆర్ ఎం బి రోడ్డు గత సంవత్సరం అకాల వర్షాలకి రోడ్డు కొట్టకపోవడం జరిగింది ఆర్ అండ్ బి అధికారులు 10 నెలలు పూర్తి అయిన శారద లేదు మల్లెల మడుగు వండికుంట రామచంద్రపురం భద్రాచలం వెళ్లే రహదారిలో వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు రోడ్డు ని తారు వెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.

# గుడిసెలు కాలిపోయిన బాధితులకు ఆర్థిక సహాయంఅందజేసిన...బిజెపి నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.



జోగులాంబగద్వాలజిల్లా,అయిజమున్సిపాలిటీ భరత్ నగర్ లో,నిన్న రెండు గుడిసెలకు నిప్పు అంటుకున్న విషయం తెలుసుకున్న భారతీయ జనతాపార్టీఐజపట్టణఅధ్యక్షులుకంపాటి.భగత్ రెడ్డి, ప్రదీప్ స్వామీ మరియుబిజెపినాయకులతో కలిసి, (గుడిసెలు దద్దమైన)బాధితులను పరామర్శించి, వారికి తినడానికిబియ్యంప్యాకెట్,లనుఅందించడం జరిగింది. అంతకు ముందు రోజు అయిజ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడగా,సబ్,ఇన్స్పెక్టర్,మరియువారిబృందంతో వచ్చి,గుడిసెలు కాలినచోటపరిశీలించడం జరిగింది. అనంతరంబిజెపినాయకులుతహసిల్దార్ తో బాధితులగురించిమాట్లాడగా,వారుబాధితులతోవినతిపత్రంఇప్పించండనిబిజెపినాయకులుమీడియాతోతెలిపారు.ప్రభుత్వఅధికారులతో కలిసి,మాట్లాడిమీకు ఆర్థిక సహాయంచేకూర్చే విధంగాచేస్తామనిబాధితులకు,పట్టణఅధ్యక్షులు భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రఘు, రాజశేఖర,నరసింహులు, రాజు, నర్సింలు తదితరులుపాల్గొన్నారు

# షాద్ నగర్ ఏసిపి సిహెచ్ రంగస్వామికు తెలంగాణ బీసీ మహాసభ నూతన సంవత్సర డైరీని అందజేస్తున్న

తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్
రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్ మన సాక్షి గొంతుక /రంగారెడ్డి బ్యూరో (రాజమోని. రవీందర్ గౌడ్)




షాద్ నగర్ ఏసిపి సిహెచ్ రంగస్వామికి తెలంగాణ బీసీ మహాసభ నూతన సంవత్సర డైరీని అందజేస్తున్న బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్, బీసీ మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కటికే కృష్ణ జి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచర్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు. షాద్ నగర్ ఏసిపి సిహెచ్ రంగస్వామికి,తెలంగాణ బీసీ మహాసభ నూతన సంవత్సర డైరీని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కటికే కృష్ణ జి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచర్ల యాదయ్య మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ బీసీ మహాసభ యొక్క సంస్థాగత కార్యకలాపాలు మరియు ప్రజా సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఉద్దేశించబడింది. ఈ సందర్భంగా నూతన సంవత్సర డైరీని అందజేయడం ద్వారా సంస్థ యొక్క సంకల్పాలను మరియు లక్ష్యాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది.

# తుమ్మిళ్ల లిఫ్ట్ కు నీటిని విడుదల చేయాలని,

ఎస్ఈని,కలిసినఅలంపూర్ఎమ్మెల్యేవిజయుడు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.



తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకునీటినివిడుదలచేయాలని,ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ ద్వారకనాథ్,రెడ్డినికలిసిన అలంపూర్ (బిఆర్ ఎస్)శాసనసభ్యుడు విజయుడు.రెండు రోజులపాటు కేసీ కెనాల్,కునీటినినిలుపుదల చేసి తుమ్మిళ్ల లిఫ్ట్ కుసహకరించాలనికోరిన ఎమ్మెల్యే విజయుడుతుంగభద్ర డ్యాం నుండి వస్తున్న(1000)క్యూసెక్కుల నీరు నేరుగా కెసి కెనాల్ కు వెళ్తున్నాయని ఎమ్మెల్యే ఆవేదనవ్యక్తం చేస్తూ,తుమ్మిళ్లలిఫ్ట్,మోటార్,కునీరుఅందకపోవడంతోఆర్డీఎస్ఆయకట్టు కిందపంటలుఎండిపోతున్నాయని ఎస్ ఈ కి వివరించిన ఎమ్మెల్యే విజయుడు. ఎమ్మెల్యే కోరికనుమన్నించిసానుకూలంగాస్పందించిన ఎస్ ఈ సోమవారం 250 క్యూసెక్కులు కేసి కెనాల్ కు తగ్గించి నీటిని విడుదలచేస్తామని,ప్రకటించినఎస్ఈద్వారకానాథ్,రెడ్డి.రెండురోజులపాటు (మంగళ బుధ వారాలు) కేసీ కెనాల్ కు నీటినినిలిపివేసిసహకరిస్తామని హామీ ఇచ్చిన ఎస్ ఈ. ఎస్ ఈ కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే విజయుడు. ఈ,కార్యక్రమంలోపుల్లూరు.నాగేశ్వర్,రెడ్డి,వావిలాల.రంగారెడ్డితదితరులు పాల్గొన్నారు.

# ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

జాతీయ బీసీ హక్కుల పోరాటాల సమితి ఆధ్వర్యంలో అర్ధ నగ్న ప్రదర్శన ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల



పట్టణంలో మంగళవారం ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జాతీయ బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ ఆర్థికపరమైన రిజర్వేషన్లు చెల్లవని 1993లో ఇంద్రసహాని కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం 2019లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 103 ను సవరించి ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో అగ్రకులాలకు 10% రిజర్వేషన్లు కల్పించడం అంటే బీసీల ను తీవ్ర అన్యాయం చేయడం అవుతుంది దేశ జనాభాలో 60% శాతం ఉన్న బీసీలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలు 14 శాతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలు తొమ్మిది శాతం మాత్రమే ఇది కాదా వివక్ష అని అడుగుతున్నాం మండల కమిషన్ను 1980లో బీసీలకు ఉద్యోగులలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నివేదిక ఇస్తే నివేదిక ఇచ్చి 40 సంవత్సరాలు దాటిన కనీసం 27 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన పాపాన పోలేదు ఏ ప్రభుత్వాలు ఓ పక్క మా జనాభా ఎంత మా వాటా అంతా అని ఉద్యమాలు నడుస్తున్న మా న్యాయమైన డిమాండ్ మా ప్రజాస్వామ్య వాటా ఇవ్వడంలో బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుంది ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ రాష్ట్ర బీసీ సంఘాల ఐక్య వేదిక తెలంగాణ ఉద్యమ నాయకులు గజెల్లి వెంకటయ్య జిల్లా కార్యదర్శి శాఖ పురి భీమ్సేన్ శ్రీపతి రాములు చంద్రగిరి చంద్రమౌళి కీర్తి బిక్షపతి బండ సతీష్ అంకం సతీష్ షేక్ సల్మాన్ ఆరెందుల రాజేశం బోడంకి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాల పవిత్రతను కాపాడుకుందాం.

జాతర(ఉత్సవాల)లలో మద్యం,మాంస విక్రయాలను అరికట్టండి.
యువసత్తా అధ్యక్షులు లక్ష్మణ్ పిలుపు.ప్రజా గొంతుక /రంగారెడ్డి,ఫిబ్రవరి 24:



బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్లు,మద్యం తాగటం తప్పని ఎలా హెచ్చరిక బోర్డులను పెట్టి చెబుతారో పవిత్రమైన పుణ్య క్షేత్రాలలో కూడా మాంసం,మద్యం విక్రాయాలు అమ్మడం నేరమని అవగాహనా కలిగేలా చూసి ఆలయాల పవిత్రతను కాపాడాలని ఆలయ కమిటీ సభ్యులను,సంబంధిత పోలీస్ అధికారులను కోరుతున్నారు రంగారెడ్డి జిల్లా యువసత్తా యూత్ అధ్యక్షులు లక్ష్మణ్...దేవాలయాల్లో మద్యం,మాంసం విక్రయాల పై మీడియా ద్వారా కోరుతున్నారు.ప్రస్తుతం షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ మండలం రాయికల్ వద్ద కొలువై ఉన్న అమర లింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రారంభమైన జాతర(ఉత్సవాల)లలో మద్యం,మాంస విక్రయాలపై ఘాటుగా స్పందించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ,,,హిందూవుల పండుగ,పవిత్రమైన పుణ్య క్షేత్రమైన రామేశ్వరం ఆలయం మహాశివ రాత్రి పర్వదినం పురస్కరించుకొని చుట్టు పక్కల నుండే కాకుండా ఉమ్మడి జిల్లాలతో పాటుగా అటు నాగర్ కర్నూల్,వనపర్తి,ఇటు హైదరాబాద్,వికారాబాద్ నుండి కూడా లక్షల సంఖ్యలో భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి,దర్శనం కోసం వస్తుంటారని అన్నారు.ఇదే అదునుగా(సాకుతో)చాలామంది వ్యాపారం పేరుతో ఆలయం వద్ద దొంగ చాటుగా మద్యం,మాంస విక్రయాలు నిర్వహించడం జరుగుతుందని,దీంతో భక్తులకు,ప్రజలకు తీవ్ర ఇబ్బందే కాకుండా ఆలయం పవిత్రతను దెబ్బ తీసేలా ఉంటుందని మండిపడ్డారు.దేవాలయం సమీపంలో మాంసం లేదా మద్యం దుకాణాలు ఉండకుండా,మాంసం అమ్మకాలు,విక్రయాలు జరుగకుండా ఆలయ పవిత్రతను కాపాడుతూ,భక్తుల యొక్క మనోభావాలు దెబ్బ తినకుండా చూడాలని పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా పోలీసులకు సహకరిద్దాం.మహాశివరాత్రి పర్వదీనాన దేవాలయానికి వచ్చే చిన్న,భారీ వాహనదారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా ఉండాలని,ప్రశాంతమైన మరియు గౌరవప్రదమైన వాతావరణాన్ని కొనసాగించాలని వాహనదారులను కోరుకుంటూన్నారు..పండుగల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని,కొంతమంది దుండగులు ప్రజా శాంతికి భంగం కలిగించే అవకాశం ఉందని,ప్రజా భద్రత మరియు సౌలభ్యం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యత ముఖ్యంగా ఆలయ కమిటీదేనని సూచించారు.మహాశివరాత్రి అందులోను హిందూవుల ఆరాధ్య దైవం,కొట్లాది మంది భక్తులు నమ్మి కొలిచి వచ్చే దేవుడు ఆ పరమేశ్వరుడు కాబట్టి అటు ఆలయ కమిటీ,ఇటు అధికారులు అప్రమత్తం గా ఉంటూ భక్తులు,ప్రజలను,దేవాలయం పవిత్రతను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు..సాయంత్రం,తెల్లవారుజామున భక్తులు దర్శించుకునే సమయంలో పెద్ద సంఖ్యలో జనాన్ని ఆకర్షించే అవకాశం ఉంది,కావున అధికారులు వాటాదారులు దేవాలయానికి వచ్చే భక్తులు,ప్రజలతో మంచిగా ప్రవర్తించేలా చూసుకోవాలని కోరారు యువసత్తా యూత్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్..



# కాశి విశ్వేశ్వర సహిత భవాని మాత కళ్యాణ మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం లో మహాశివరాత్రి సందర్భంగా కాశీ విశ్వేశ్వర సహిత భవాని మాత కళ్యాణోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం,నవగ్రహ మంటపారాధన, ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.కార్యక్రమ నిర్వహణ దాతలు ఉప్పల కృష్ణ దంపతులు,పురపాలక మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బొబ్బిళ్ళ మురళి,బత్తుల శ్రీశైలంగౌ,మోగుదాల రమేష్ గౌడ్,గుర్రం వెంకటేష,వర్కాల రవి గౌడ,బొడిగె బాలకృష్ణ గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి, సుర్వి నర్సింహా గౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉడుగు మల్లేష్ గౌడ,చెరుకు లింగస్వామి గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,గుజ్జుల రవీందర్, మునుకుంట్ల జంగయ్య గౌడ్, పాశం రామరాజు,కొసనం రాంరెడ్డి,కాసుల వెంకటేశం గౌడ్,నల్ల పర్వతాలు యాదవ్, బొబ్బిళ్ళ రాజేందర్,గోషిక నరసింహ,వీరమల్ల సత్తయ్య గౌడ్,ఆవుల యేసు,మార సంగమేశ్వర్,ఉప్పల కుటుంబ సభ్యులు కేదార్నాథ్,కామిశెట్టి శైలజా భాస్కర్,బత్తుల లత అనురాధ,మామిడి వెంకటమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# శివ ఆరాధనతో మనిషికి మోక్షం

మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు
షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన వై. అంజయ్య యాదవ్
సకలజనులు సంతోషంగా ఉండాలని లింగమూర్తి ని కోరుకున్నట్లు పేర్కొన్న మాజీ ఎమ్మెల్యే
ప్రజా గొంతుక /షాద్ నగర్ (రాజమోని రవీందర్ గౌడ్)



శివారాధనతో మనిషికి మోక్షం లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. మహాశివరాత్రి, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం దేవాలయంలోని శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. ప్రతి యేటా మహాశివరాత్రి పర్వదినాన శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో ఘనంగా పూజలు జరపడంతో పాటు జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం మన హిందూ ధర్మానికి నిదర్శనమని, మన ప్రాంత ప్రజల ఐక్యతకు సూచిక అని పేర్కొన్నారు. మహాశివరాత్రి హిందువులకు ప్రత్యేక పర్వదినం అని, ఆ రోజున శివుని ఆరాధిస్తే మోక్షం లభించడంతోపాటు ఆ వ్యక్తికి మంచి జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు ఉపవాసం అంటూ శివనామ స్మరణలో లీనమై ఉంటారని, ఈ పరిణామం మన భక్తికి, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. శ్రీ రామలింగేశ్వర స్వామి కృప వల్ల నియోజకవర్గ ప్రజలు, రైతులు సంతోషంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని లింగమూర్తి ని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతర మహోత్సవాలలో మౌలిక వసతులు కల్పించాలని ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు వీరేశం గుప్తా, హరి గౌడ్, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, చందు నాయక్, చంద్రశేఖర్, స్థానిక నాయకులు జనార్ధన్ గౌడ్, రాజు యాదవ్, కిట్టు పంతులు, వాసు పంతులు, లింగం, రాములు, వెంకటేష్, ఆనంద్, గుండు అశోక్, కంది రాఘవేందర్ గౌడ్, పులిజాల నవీన్, దుమ్మని నవీన్, వెంకటేష్ గుప్తా, ఆంజనేయులు, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, సంజు నాయక్, సాయి యాదవ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో బీ సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ను గెలిపించండి !

బీసీ ఐక్యవేదిక తెలంగాణ ఉద్యమకారుడు గజెల్లి వెంకటయ్య
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల మంగళవారం



బీసీ ఐక్యవేదిక నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ ఈ నెల 27 న జరగనున్న ఎం ఎల్ సీ ఎన్నికలలో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఖమ్మం వరంగల్ నల్గొండ ఉపాధ్యాయుల నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న బీ సీ కులాల అభ్యర్థులను గెలిపించవలసినదిగా కోరినారు తెలంగాణలో ఇంత ఉదృతంగా బీ సీ ఉద్యమం కొనసాగుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ బీజేపీ అగ్రవర్ణాల పార్టీలు రెడ్డి అభ్యర్థులను నిలబెట్టి డబ్బు మూటలను వెదజల్లడానికీ చూస్తున్నాయనీ ఆ డబ్బుకు విద్యావంతులైన బీ సీ కులాల ఓటర్లు లొంగకూడదనీ ఈ ఎన్నికల్లో బీ సీ కులాల అభ్యర్థులు ఓడిపోతే బీసీ ఉద్యమం అసలు లేనే లేదని కాంగ్రెస్ బీ జె పీ పార్టీలు ప్రచారం చేస్తాయనితెలంగాణ ఉద్యమ కారుడు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి బడుగు బలహీన అణగారిన వర్గాల నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి తెలంగాణ రాష్ట్రం లో మన బీసీ ల సత్తా చాటాల్సిందిగా పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నుండి ప్రజలను రక్షించండి

ట్రాఫిక్ సిఐ కి వినతి పత్రం అందజేసిన డివైఎఫ్ఐ నాయకులు
ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్




చౌటుప్పల్ పట్టణంలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నుండి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలప్రాణాలను కాపాడాలని ట్రాఫిక్ సీఐ విజయమోహన్ కు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెమోరడం అందించడం జరిగిందివలిగొండ ఎక్స్ రోడ్డు,తంగడపల్లి చౌరస్తా,చౌటుప్పల్ బస్ స్టాండ్ సర్కిల్లో ఇరువైపులా ట్రాఫిక్ కానిస్టేబుళ్లను ఏర్పాటు చేయాలి వలిగొండ ఎక్స్ రోడ్డు,తంగడపల్లి చౌరస్తా,చౌటుప్పల్ బస్ స్టాండ్సర్కిల్లో జీబ్రా లైన్స్ ఏర్పాటు చేయాలిఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలి పండుగ సమయాలలో,అదనపు ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలి రోడ్డు ప్రమాదాల నుండి ప్రజలను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# "కల్చరల్ ఫెస్ట్ " గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్




గ్రీన్ గ్రోవ్ పాఠశాల దశమ వార్షికాలు పూర్తిచేసుకుని 11వ సంవత్సరంలోకి అడిగిడుతున్న వేళ సోమవారం రోజున ఎస్ఎం రెడ్డి గార్డెన్స్ చౌటుప్పల యందు గ్రాండ్ గా కల్చరల్ ఫెస్ట్ నిర్వహించబడినది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ లక్ష్మీకాంత్ రెడ్డి జనరల్ సెక్రెటరీ ధర్మ జాగరణ షా సంయోజక్ మండల విద్యాధికారి గురువా రావు ప్రముఖ సినీ సీరియల్ కళాకారిని రాగిణి ప్రముఖ సినీ ఆర్టిస్ట్ శ్రీ వేణు శ్రవణ్ అనిల్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సలహాదారు బండి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యా విధానం ఏ విధంగా ఉందో తెలియజేస్తూ,విద్యార్థులకు కేవలం మార్కులతో కూడిన భట్టి చదువు అవసరం లేదని విలువలతో కూడినటువంటి విద్యను అందించాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలియజేశారు,ప్రాశ్చాత్య సంస్కృతులు భారత సంస్కృతి పై దాడి చేస్తున్నాయని వాటి నుండి తమ పిల్లలను కాపాడుకుంటూ తల్లిదండ్రులు మెల గాలని విద్యార్థుల ఎదుగుదలలో తల్లి పాత్ర ప్రముఖమైనదని తెలియజేశారు.శివాజీని తీర్చిదిద్దిన తల్లి జిజియా బాయ్ లాగా ప్రతి తల్లి ఉండాలని ఆశించారు.వారు ఉపన్యసించిన సత్వర్తన రీతులు కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులను విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నది సినీనటి రాగిణి మాట్లాడుతూ పాఠశాల వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అమోఘంగా ఉన్నాయని తెలిపారు అదేవిధంగా రాగిణి ప్రదర్శించిన కూచిపూడి నృత్యం వీక్షకులను పరవశులను చేసింది.ఎంఈఓ గురువారెడ్డి మాట్లాడుతూ రాబోయే పరీక్షలకు సిద్ధంగా ఉండాలని ఒత్తిడి లేని విద్యతోనే విజయాలు సాధ్యమని తెలియజేశారు. వ్యాఖ్యాత ఆర్టిస్ట్ శ్రీ వేణు శ్రవణ్ అందరినీ అలరించే విధంగా తన మాటలతో ఆకట్టుకుంటూ కార్యక్రమాన్ని విజయతీరాలకు చేర్చారు, బండి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ యొక్క లక్ష్యం లాభాపేక్ష కాదని విద్యార్థులకు ఉన్నతమైనటువంటి చక్కని విద్యను అందించాలన్నదే అని తెలియజేశారు.గ్రీన్ గ్రోవ్ పాఠశాలల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు, చక్కనైన వేషధారణతో చిన్నారుల అద్భుతమైన నృత్యాలతో ప్రాంగణమంతా కనుల పండుగగా మైమరిపించే విధంగా మారిపోయింది.గ్రీన్ గ్రోవ్ పాఠశాలల డైరెక్టర్ ఎస్ లక్ష్మీ గారు కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయుటలో సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# బండి సంజయ్ దిగజారి మాట్లాడకు టిపిసిసి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



బీజేపీ భారత జట్టు అని.. రాష్ట్రంలో ఎంఐఎంతో దోస్తీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీది పాకిస్థాన్ క్రికెట్ టీమ్ అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు రాజకీయంగా దుమారాన్ని రేపుతున్నాయి.ఈ క్రమంలోనే బండి సంజయ్ వ్యాఖ్యలకు టిపిసిసి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల వచ్చాయనే ఓట్ల కోసం బండి మరోసారి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ఆమె ఫైర్ అయ్యారు. అయినా, రాష్ట్ర రాజకీయాలను క్రికెట్ తో ముడిపెట్టడం కేవలం బీజేపీ నాయకులకే చెల్లిందని ఫైర్ అయ్యారు. ఇండియా గెలిస్తే బీజేపీ గెలిచినట్లే అన్నట్లుగా బండి సంజయ్ మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపించిన వేళ కేంద్ర ప్రభుత్వంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉండి బండి సంజయ్ మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. ఎప్పటిలాగే కేవలం ఎన్నికల సమయంలోనే కమలనాథులకు హిందుత్వ నినాదం గుర్తుకు వస్తుందని సెటైర్లు వేశారు. పన్నుల విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికికు రావాల్సిన వాటి గురించి బీజేపీ నుంచి గెలచిన8 మంది ఎంపీలో ఏనాడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏనాడైనా కష్టపడిన దాఖలాలు ఉన్నాయా అని టిపిసిసి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

## ఘనంగా స్వపరి పాలన దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



నారాయణపూర్ మండలం గుజ్జ గ్రామ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కలెక్టర్ గా బొల్లెం ఈశ్వర్ ,జిల్లా విద్యాశాఖాధికారి గా,ఎర్ర ప్రసన్న,మండల విద్యాధికారి గా బొల్లెం కార్తీక్, ప్రధానోపాధ్యాయులు గా ఎర్ర రోహిత్ కుమార్ బాధ్యతలు నిర్వహించారు. తర్వాత సమావేశం ఏర్పాటు చేసి స్వపరి పాలన దినోత్సవంలో పాల్గొన్నటువంటి విద్యార్థుల అందరినీ అభినందిస్తూ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయ రాములు, ఉపాధ్యాయురాలు బి.మంజుల,పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎర్ర పారిజాత,అంగన్వాడి టీచర్ ఏర్పుల సావిత్రి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్నటువంటి శివాలయంలో శివ దీక్షలో పాల్గొన్న భక్తులు అభిషేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. 41రోజు శివ దీక్షను పూర్తిచేసుకుని మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైల క్షేత్రమునకు దైవ దర్శనం కొరకు బయలుదేరిన శివ స్వాములు.

## చంద్రబాబు గురించి మాట్లాడితే సహించం దోమల వెంకన్న.

ప్రజా గొంతుక మర్రిగూడ ఫిబ్రవరి 25.




మర్రిగూడ మండలంలో చంద్రబాబు గురించి టిఆర్ఎస్ నాయకులు మాట్లాడితే ఊరుకోమని టిడిపి మండల అధ్యక్షుడు దోమల వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు మాజీ ఎమ్మెల్య కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చంద్రబాబు గురించి మాట్లాడితే ఇల్లు ముట్టడిస్తామని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, పోలే మల్లయ్య అంజయ్య సత్తయ్య కోరే అశోకు తదితరులు పాల్గొన్నారు.

## 170 మొబైల్ ఫోన్లను బాధితులకు అందసిన జిల్లా ఎస్పీ


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,




భద్రాద్రి కొత్తగూడెంజిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు. గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 170 మంది భాధితులకు ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అప్పగించడం జరిగింది. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా,పోగొట్టుకున్నా వెంటనే సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు. పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చుని ఈ సందర్భంగా ఎస్పీతెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు. ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజు రెడ్డి ఐటి సెల్ సభ్యులు విజయ్,నవీన్,మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ అంగన్వాడి సూపర్వైజర్ ను సస్పెండ్ చేయాలి కే చంద్రశేఖర్ సిఐటియు డిమాండ్


అంగన్వాడీ టీచర్స్ ఆయాల జోలికొస్తే ఊరుకోం జుక్కల్ అంగన్వాడి సూపర్వైజర్ సస్పెండ్ చేయవలసిందే
ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.



అంగన్వాడి పిడి ప్రమీల వినతి పత్రం ఇవ్వడం జరిగింది కే చంద్రశేఖర్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి కామారెడ్డి మాట్లాడుతూ జుక్కల్ సూపర్వైజర్ గా పని చేస్తున్న అక్కడి టీచర్లులు ఆయలు భరించే లేని స్థితిలో లేరు ఆమె వేధింపులు ఆ స్థాయిలో ఉన్నాయని ఆమెను భరించలేక ఆమె మీద అనేక ఫిర్యాదులు వస్తే గతంలో మద్నూర్ సెక్టరు మరియు డోంగ్లి సెక్టర్ లో కూడా ఈమె వేధింపులు భరించలేక పనిష్మెంట్ గా అక్కడి నుండి ట్రాన్స్ఫర్ చేశారు ప్రస్తుతం జుక్కల్ లో కూడా ఆమె వేధింపులు కొనసాగుతున్నాయి ఏకంగా 32 మంది టీచర్లు ఒక్కరోజు జీతాలు అక్రమంగా తప్పుడు పద్ధతిలో కట్ చేయడం జరిగింది . దీనిపైన మద్నూర్ సిడిపిఓ ఎలాంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోలేదు కావున సిఐటి యూ జిల్లా కమిటీ తరఫున తప్పుడు పద్ధతులకు పాల్పడుతున్న వినోద అనేక విధాలుగా వారిపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నది జుక్కల్ %ూా ఔ (అ౩ుం% )ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సస్పెండ్ చేయాలని వారి ఒక్కరోజు వేతనం ఇప్పించాలని పిడి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మీరు చర్యలు తీసుకొని ఎడల జిల్లా కలెక్టర్ గారికి మరియు రాష్ట్ర కమిషనర్ గారికి శాఖ హైదరాబాద్ గారికి ఫిర్యాదు చేస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కే. రాజనర్సు సిఐటియూ జిల్లా నాయకులు పాల్గొన్నారు

## సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా


ప్రజా గొంతుక ఫిబ్రవరి 24 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి మండలంలో పూసుగూడెం గ్రామం లో ఘనంగా జరుగుతున్న సంత్ సేవలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకల్లో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవనిర్వహకులు,కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట ములకలపల్లి మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెరంపూడి అప్పారావు,సుధాకర్,తదితరులు ఉన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి రెడ్డి గారిని గెలిపించండి.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 25, కొండమల్లేపల్లి.



తపస్ బలపరిచిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి రెడ్డి గారి గెలుపు కోసం %దీజీూ% నేరేడుగొమ్ము మండల శాఖ ఆధ్వర్యంలో నేరేడుగొమ్ము మండలం లోని హైస్కూల్ లో మరియు మోడల్ స్కూల్, కస్తూర్బ గాంధీ పాఠశాలలో టీచర్ టూ టీచర్ ఓటర్లను కలవడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా గారు మాట్లాడుతూ జాతీయవాదం తోడుగా స్ఫూర్తివంతమైన,నిజాయితీ గల నాయకుడైన సరోత్తంరెడ్డి గారికే మా ఓటని ఉపాధ్యాయులు మద్దతు తెలియజేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము మండల ప్రధాన కార్యదర్శి నాగిళ్ళ ఆంజనేయులు బీజేపీ చందంపేట మండల అధ్యక్షులు గుంటోజు వినోద్ చారి మండల ప్రధాన కార్యదర్శి జింకల శ్రీశైలం శివ చారి తదితులు పాల్గొన్నారు.

## కాసుల కక్కుర్తి.. కోడలి చేత అక్రమ అబార్షన్ల దందా..చివరికి..!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-




అతనో ఆర్ఎంపీ..ఓ గ్రామంలో క్లినిక్ నడుపుతున్నాడు. కొడుకును డాక్టర్ చేయాలనుకున్నాడు. కానీ లక్ కలిసి రాలేక, ఫార్మసీ చదివించాడు. అయితే కోడల్ని మాత్రం ఏరి కోరి వైద్యురాలిని తెచ్చుకున్నాడు. మొదట్లో కోడలి చేత అక్రమ అబార్షన్ల దందా పెద్ద ఎత్తున నడిపించాడు. తన గ్రామం తో పాటు పక్క జిల్లాలో కూడా మరో క్లినిక్ ప్రారంభించాడు. రెండు చోట్ల కోడలుకు డైలీ ఇన్ని అబార్షన్లు చేయాలని టార్గెట్ పెట్టాడు. ఆమె అసహనానికి గురైంది. ప్రతి రోజు బ్రూణ హత్యలు చేయడం ఇష్టం లేక తాను అబార్షన్లు చేయనని స్పష్టం చేసింది. దీంతో ఆ ఆర్ఎంపీ వేసిన స్కెచ్ ఫెయిల్ కావడంతో అతనిలో విలన్ బయటకొచ్చాడు. వైద్యురాలైన కోడలిపై అబార్షన్లు చేయాల్సిందేనని ఒత్తిడి తెచ్చాడు. లేదంటే ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేశాడు. భర్తతో సహా కుటుంబ సభ్యుల నుంచి అదే విధమైన ఒత్తిడి రావడంతో దిక్కు తోచని స్థితిలో ఆ వైద్యురాలు అత్తారింటి నుంచి పుట్టింటికి వచ్చింది. ఆరు నెలలుగా ఆమె తల్లి గారింట్లోనే ఉంటుంది. ఇలా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని కీసర మండలంలోని ఓ గ్రామంలో ఇల్లీగల్ గా అబార్షన్ చేయనన్నందుకు ఆ వైద్యురాలి పచ్చని కాపురంలో చిచ్చు రేగింది. ఇదేవిధంగా నిజాంపేటలో కనీస అర్హత లేని ఓ ఇల్లీగల్ గా అబార్షన్లు చేస్తున్నట్లు ఇటీవల మెడికల్ కౌన్సిల్ కు ఫిర్యాదు రావడంతో సీజ్ చేసిన విషయం విధితమే. ఇలా జిల్లాలో అనుమతి లేని ఆసుపత్రులు,అర్హత లేని వైద్యులు గుట్టు చప్పుడు కాకుండా అబార్షన్లు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. అడిగినంతా సొమ్ము ఇవ్వగలిగితే చాలు..గుట్టుగా గర్భస్రావాలు జరిగిపోతుంటాయి. కొందరు డాక్టర్లు, ఆర్ఎంపీలు కాసులకు కక్కుర్తి పడి గర్భస్రావం(అబార్షన్లు)కేసులే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒక్కో కేసుకు ఒక్కో ధర..!పూర్తయిన నెలలను బట్టి గర్భస్రావం చేసేందుకు ఆ ఆస్పత్రుల నిర్వహకులు ధరలు నిర్ణయిస్తారు. గర్భం రెండు మూడు నెలల లోపు ఉంటే రూ. 70 వేల నుంచి రూ.లక్ష వరకు, నాలుగు నుంచి ఆరు నెలల గర్భం ఉంటే రూ.లక్షన్నర నుంచి రూ.రెండు లక్షల వరకు వసూలు చేస్తున్నారు. ఈ కేసుల్లో ప్రధానంగా మగ పిల్లలు కవాలనుకుని ఆడ పిల్లలు పుట్టిన దంపతులు, పెళ్లి కాకుండానే గర్భం దాల్చిన యువతులు, మైనర్లే ఎక్కువగా ఉండడంతో విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకు వారు అడిగినంత డబ్బు ఇచ్చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో కేసు తీవ్రతను బట్టి భారీ మొత్తంలోనూ గుంజుతున్నారు. ఇలాంటి గర్భస్రావాలు చేసేందుకు శివారు ప్రాంతంలో పెద్ద ఎత్తున ఆసుపత్రులు పుట్టుకొస్తున్నాయి. కీసర,మూడు చింతపల్లి,ఘట్ కేసర్, దుండిగల్, బాచుపల్లి, శామీర్ పేట,మేడ్చల్, మేడిపల్లి మండలాల్లో ఉండే కొందరు ఆర్ఎంపీలు అబార్షన్ల కేసులను పరిష్కరించేందుకు సమీపంలో ఉన్న ఆసుపత్రులకు పంపిస్తున్నారు. ప్రభుత్వ పరంగా లింగ నిర్ధారణ, అక్రమ గర్భస్రావాలపై నిషేధం ఉన్నందున పేరున్న ఆసుపత్రులు ఇలాంటి కేసులు తీసుకునేందుకు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో శివారు ప్రాంతాల్లో పుట్ట గొడుగుల్లా ఆసుపత్రులు పుట్టుకొస్తున్నాయి. గైనకాలజీ పర్యవేక్షణలో చేయాల్సిన అబార్షన్లు అర్హత లేని వారు అనుమతులు లేని కనీస వసతులు లేని ఆసుపత్రులలో చేయడంతో ఇటివల గర్భస్రావం కేసులు వికటించిన సందర్భాలు ఉన్నాయి. పలువురు మహిళలు మృత్యువాత పడినట్లు సమాచారం. కొందరు వైద్యులు బాధిత కుటుంబాలకు భారీగా డబ్బులు ఇచ్చి రాజీ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇంకొందరు ఆర్ఎంపీలు ఆసుపత్రులు మూసుకొని వేరే ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఇలా ఆర్ఎంపీలు,శస్త్ర చికిత్సలు చేస్తున్నా.. గుర్తింపు లేకుండా ఆసుపత్రులు నడుపుతున్నా.. యధేచ్చగా లింగ నిర్ధారణ లపై వైద్యారోగ్య శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. కఠిన చర్యలు తీసుకుంటాం : డాక్టర్ ఉమా గౌరీ,వైద్యారోగ్య శాఖ అధికారి మేడ్చల్ జిల్లాఅక్రమంగా అబార్షన్లు చేస్తున్న ఆసుపత్రులు, క్లినిక్ లపై కఠిన చర్యలు తీసుకుంటాం.. జిల్లాలో విస్తృతంగా తనిఖీలు చేపట్టబోతున్నాం. ఎక్కడైనా ఇల్లీగల్ గా అబార్షన్లు చేసినట్లు తేలితే ఆసుపత్రులను సీజ్ చేయడంతోపాటు భారీ మొత్తంలో జరినామాలు విధిస్తాం..ఇలాంటి ఆసుపత్రులు, క్లినిక్ ఉంటే తమకు సమాచారం ఇవ్వచ్చు.. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం..

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి

బిజెపి ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 25) సూర్యాపేట:



జాతీయ వాద ఉపాధ్యాయ సంఘం తపస్ బలపరిచిన ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో తపస్ జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ ఉద్యోగ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ వాద ఉపాధ్యాయ సంఘం తపస్ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు దేశభక్తి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు భోధన చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. తపస్ లో వుండే ఉపాధ్యాయులు క్రమశిక్షణ కలిగిన వారని, వారు ప్రతి రోజు పాఠశాలకు వెళ్లి తరగతి గదిలో భోధన చేస్తారని, సెలవు పెట్టకుండా గైర్హాజరు కారని అన్నారు. తపస్ ఇచ్చిన మద్దతుతో తాను హైదరాబాదు రంగారెడ్డి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీగా విజయం సాధించానని అన్నారు. సూర్యాపేట జిల్లా లో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు అందరూ పులి సరోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి జిల్లా నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో మూడు స్థానాలలో బిజెపి అభ్యర్థులు గెలవబోతున్నారని, ఉపాధ్యాయుల సమస్యల పై శాసనమండలిలో ప్రశ్నిస్తూ వారికి అండగా వుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి కేవలం 7.5% నిధులు కేటాయించిందని, జాతీయ సగటు 15% గా వుందని, అందులో సగం మాత్రమే తెలంగాణ లో కేటాయించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిఅర్ సి నివేదికను బయట పెట్టడం లేదని, డిఎలు పెంచడం లేదని, రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇచ్చే పరిస్థితి లేకపోవడం వలన రిటైర్మెంట్ అయిన ఉపాధ్యాయులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి దేశ గౌరవాన్ని పెంచారని, ఏదేశం వెళ్లినా ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ కి రెడ్ కార్పెట్ పరచి స్వాగతం పలుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ తాను గెలిస్తే ప్రభుత్వ పాఠశాలలో వసతుల కల్పన, మెరుగైన సౌకర్యాలు, ఆధునిక ల్యాబ్ ల ఏర్పాటు కు కేంద్రం నుండి నిధులు తీసుకుని వస్తానని అన్నారు. సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఇతర సిబ్బంది కి బేసిక్ పే ఇవ్వడంతో పాటు వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగైన స్థితిలో వుందని, దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని అన్నారు. ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర అదనపు కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య మాట్లాడుతూ తపస్ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. తపస్ ఆధ్వర్యంలో 317 జివొ కు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమం చేశామని ఆయన అన్నారు. నూతన జాతీయ విద్యావిధానం ద్వారా విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో మాజి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి, తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యామా రమేష్, మురళీధర్ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## "ఉపాధ్యాయునికి ఘన సత్కారం"

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ గ్రామం నందు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ముగింపు వేడుకలు అట్టహాసంగా జరిగాయి ఈ కార్యక్రమంలో టీఎస్ టిటిఎఫ్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి సపావత్ బాలకృష్ణ చౌహన్ కు గ్రామస్తులు ఆహ్వానించి ఈ ఉత్సవాల్లో భాగంగా ఘనంగా సత్కరించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలియజేశారు అందరూ కూడా శ్రీసంత్ సేవలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం పనిచేయాలని అంధకారంలో ఉన్న బంజారాలను ధర్మబద్ధంగా మానవత విలువలతో ఎలా జీవించాలో మార్గ నిర్దేశం చేసిన మహనీయుడు అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

## సొంతగూటికి చేరిన సంఘుపాక బిక్షపతి

వలిగొండ ఫిబ్రవరి 25 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సంఘు పాక బిక్షపతి అతను చిన్ననాటి నుండి సిపిఎం పార్టీలో పనిచేసి గత కొద్ది రోజుల క్రితం టిఆర్ఎస్ పార్టీలో చేరారు మంగళవారం రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి జాన్ వెస్లీ సమక్షంలోవలిగొండలో జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీలో చేరారు

## సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గం.

జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి
వలిగొండ ఫిబ్రవరి 25 ప్రజా గొంతుక ప్రతినిధి



సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని పెట్టుబడిదారి విధానానికి విసిగిపోయి ప్రపంచ ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు మంగళవారం రోజున వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం జిల్లా విస్తృత సమావేశం మాటూరి బాలరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుదారి విధానంతో అనేక సంక్షోభాలు ఏర్పడి సమానత్వం కోసం పోరాడే ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని రాబోయే కాలంలో కమ్యూనిజానికి మంచి రోజులు రాబోతున్నాయని ప్రజలందరూ కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుందన్నారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు ప్రజా సమస్యల కోసం పాటుపడే సిపిఎం పార్టీకి మద్దతు ఇవ్వాలని అన్నారు ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,దాసరి పాండు, బూర్గు కృష్ణారెడ్డి, జల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసచారి, వలిగొండ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి, బొల్లు యాదగిరి, గంగాదేవి సైదులు, బొడ్డుపల్లి వెంకటేశం,దయ్యాల నరసింహ,మాయ కృష్ణ, బోలగాని జయరాములు,కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేశం, గుండు వెంకట నర్సు, కోట రామచంద్ర రెడ్డి, వనం ఉపేందర్, వలిగొండ మండల నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి,కూర శ్రీనివాస్,వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మెరుగు వెంకటేశం గాజుల ఆంజనేయులు,దుబ్బ లింగం, కవిడే సురేష్, గర్దాసు నరసింహ, కళ్లెం సుదర్శన్ రెడ్డి, బూడిద మనమ్మ, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకట సాయి ఒకేషనల్ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 25) సూర్యాపేట :



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ మద్ది నరసింహారెడ్డి అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని సుమంగళీ ఫంక్షన్ హాల్ లోశ్రీ లక్ష్మి వెంకట సాయి ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆరో వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం సాధించవచ్చునని అన్నారు. జీవితంలో ఏది సాధించాలన్న చదువుతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరి జీవితాన్ని మలుపుతిప్పే కళాశాల స్థాయి చదువును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ప్రస్తుత సమాజంలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం ద్వారా భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో స్థిరపడవచ్చునని చెప్పారు. తమ కళాశాల విద్యార్థులు ఇంటర్ వార్షిక పరీక్ష ఫలితాలతో పాటు వివిధ ఎంట్రెన్స్ టెస్టులలో కూడా జాతీయ, రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందనీ కరస్పాండెంట్ కారింగుల బాలగౌడ్ అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మొదటి సంవత్సరం ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు రు.10 వేలు, నలుగురు విద్యార్థులకు రూ.2వేలు, ఇద్దరి విద్యార్థులకు రూ.1000 చొప్పున కళాశాల కరస్పాండెంట్ కారింగుల బాల గౌడ్ నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు టీచర్ హైమవతి, కళాశాల ఛైర్మన్ కారింగుల విజయలక్ష్మి, కరస్పాండెంట్ బాల గౌడ్ , ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాసన మండలి ఎన్నికలు నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు చేయాలి. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్



శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా త్రాగునీరు, షామియానాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. జిల్లాలోని మూడు డివిజన్ లో నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సీటింగ్ ఏర్పాట్లు, షామియానాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ చేయనున్న సిబ్బందికి భోజన వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు వినియోగించే మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయనున్న సామాగ్రినీ, బ్యాలెట్ బాక్స్ లను కలెక్టర్ పరిశీలించారు. బుధవారం నాడు మెటీరియల్ పంపిణీ చేయనున్న వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ అనీల్, తదితరులు పాల్గొన్నారు.జిల్లాలో జరుగనున్న ఏం.ఎల్.సి. పట్టభద్రుల నియోజక వర్గానికి 29 పోలింగ్ కేంద్రాలలో 16,410 మంది ఓటర్లు ఉండగా ఇందులో 11,616 పురుషులు, 4793 మంది స్త్రీలు, ఒక థర్డ్ జెండర్, ఉపాధ్యాయ నియోజక వర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 2011 మంది ఓటర్లు కాగా, ఇందులో 1307 మంది పురుషులు, 704 మంది స్త్రీలు తమ ఓటు హక్కు వినియోగించూకో నున్నారని కలెక్టర్ తెలిపారు. శాసన మండలి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ ఎన్నికల నిర్వహణకు 48 మంది ప్రిసైడింగ్ అధికారులు, 48 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 116 మంది ఒ.పి.ఒ. లను నియమించడం జరిగిందని తెలిపారు.

## జెఎన్టిహెచ్ జేఏసీ నూతన డైరీ ఆవిష్కరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కొత్తగూడెం ఎస్పీ చేతుల మీదుగా జెఎన్టిహెచ్ జేఏసీ 2025 నూతనడైరీ ఆవిష్కరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో చట్టం శాంతిభద్రతల పరిరక్షణ పై ఎస్పీతో చర్చించడం జరిగింది. జెఎన్టిహెచ్ జేఏసీ లో జరగనున్న "అచీవర్స్ మీట్" కి ఎస్పీ ముఖ్య అతిథిగా ఆహ్వానించగా,ఆయన సానుకూలంగా స్పందించారు.అతి త్వరలో జేఎన్టీయూ జేఏసీ కాలేజ్ కార్యక్రమాల్లో పాల్గొంటాను.అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జెఎన్టిహెచ్ జేఏసీ చైర్మన్ మంద రంజిత్ కుమార్,మంద పుల్లయ్య,ఎరు నాయక్. గుమ్మడి మహేష్,బుర్గుల రాజశేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్నారు.



# మద్దికుంట బుగ్గ రామ లింగేశ్వర స్వామి కళ్యాణానికి సర్వం సిద్ధం.

మద్దికుంట లో నేడు ఘనంగా మహా శివరాత్రి వేడుకలు.లక్షల సంఖ్యలో భక్తుల హాజరు.
గుడి వరకు రవాణా సౌకర్యం.అడుగు అడుగున పోలీస్ బందోబస్త్.
భక్తులకు ఎలాంటి ఆ సౌకర్యాలు లేకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు.
ప్రజాగొంతుక రామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.



కామారెడ్డి జిల్లా. రామారెడ్డి మండలం. మద్దికుంట గ్రామం లో వెలిసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా సర్వం సిద్ధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ప్రధాన పూజారి ప్రభాకర్ పంతులు మరియు ఆలయ చైర్మన్ లచ్చి రెడ్డి తెలిపారు. భక్తులకు ఎలాంటి అ సౌకర్యం లేకుండా తగిన ఏర్పాట్లు ఆలయ అభివృద్ధి కమిటీ. మరియు గ్రామ అభివృద్ధి కమిటీ కలిసి పూర్తి ఏర్పాట్లు చేశారు..

## రవాణా సౌకర్యం

కామారెడ్డి టీజీ ఆర్టీసీ డిపో వారు కామారెడ్డి పాత బస్టాండ్ నుండి మద్దికుంట టెంపుల్ వరకు దాదాపు గా భక్తుల రవాణా సౌకర్యం కొరకు పది నుండి పదిహేన్ బస్సులు ఏర్పాట్లు చేశారు. అని ఆలయ పూజారి ప్రభాకర్ తెలిపారు.

## ఆలయ చరిత్ర

మద్దికుంట లో వెలిసిన శ్రీ స్వయంంబు శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ని త్రేత యుగం లో శ్రీ రాముడు అరణ్య వాసం చేసినప్పుడు ఈ ప్రాంతం లో కొద్దీ సేపు సేద తిరడం కోసం ఇక్కడ ఆగినట్లు చరిత్ర చెపుతున్నద్దీ శ్రీ రాముడే స్వయంగా శివ పూజ చేసుకోవడం కొరకు ఇక్కడ ఒక్క జల బుగ్గ ను తవ్వి నీళ్లు తెచ్చి శివ పూజ చేసినట్లు. ఆలయ చరిత్ర గాని గ్రామస్తులు గాని చెప్తారు. ఎంతటి. ఎండ కాలంలో అయినా జల బుగ్గ ఎండి పోదు అప్పటి నుండి ఇప్పటి వరకు శ్రీ బుగ్గ రామ లింగేశ్వర స్వామి కి అ జల బుగ్గ లో నుండి నీటిని తెచ్చి అభిషేకం చేస్తారు ఇలా మద్దికుంట గ్రామ దట్టమైన అడవి లో వెలిసిన శ్రీ స్వామి వారికీ ప్రతి మహాశివా రాత్రి కి శివ కల్యాణం ఎంతో కన్నుల విందుగా జరుగుతుంది

## భక్తుల కొంగు బంగారం మద్దికుంట శ్రీ బుగ్గ రామ లింగేశ్వర స్వామి శివకల్యాణం

దట్టమైన అడవిలో వెలిసిన శ్రీ బుగ్గ రామ లింగేశ్వర స్వామి శివ కళ్యాణం ఇక్కడి పూజారులు ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ శివ కళ్యణానికి. కామారెడ్డి జిల్లా నుండి. కాకుండా ఇతర జిల్లా ల నుండి. మరియు రాష్ట్ర ల నుండి భక్తులు వస్తారు. మరియు. వి ఐ పి. లు. ఎమ్మెల్యే లు. పార్లమెంట్ సభ్యులు రాజకీయ నాయకులు కల్యాణ నికి హాజరు అవుతారు.

## మద్దికుంట లో శివరాత్రి జాగరణ ప్రత్యేకత

జాగరణ చేసె భక్తులకు ఇక్కడ అసలు నిద్రపోకుండా ఆలయ కమిటీ వారు. సంస్కృతి క కార్యక్రమాలు. ఏర్పాటు చేస్తారు. శ్రీ పోతులూరి వీర బ్రమ్మేంద్ర స్వామి నాటక ప్రదర్శన చేస్తారు. ఇతర పాటలు యువ గాయకుల చేత పాడిస్తారు.

## శివ రాత్రి మరుసటి రోజు

ఆలయ ప్రాంగణం లో శివ స్వాముల చేత ఆలయ పూజారులు అగ్ని గుండాలు తొక్కిచబడును. మద్దికుంట జాతర కు ఉసికే ఎస్తే రాలన అంత జనం వస్తారు
శివ కళ్యాణం అనంతరం రథోత్సవము జరుగును.

## భద్రత

రామారెడ్డి మండల పోలీస్ శాఖ వారిచేత భక్తులకు భద్రత కల్పించబడును పోలీస్ శాఖ వారు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీస్ లు తగిన జాగ్రత్తలు చెప్పాడుతున్నారు. పోలీస్ శాఖ ను ఆలయ కమిటీ ఏర్పాటు చేస్తారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ఎలిగేడు

పెద్దపెల్లి అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకల్ని సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్రావు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్ లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో పెద్దపెల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత దాసరిదేనన్నారు దాసరి మనోహర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో రాజకీయ పదవులు పొందాలని కోరారు గ్రామ గ్రామాన దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిన సతీష్ నాయకులు బద్దం తిరుపతిరెడ్డి న్యాతరి పోచయ్య బాసంపెల్లి రాజేశం కుమార్ బాసంపల్లి వినోద్ సతీష్ కవంపల్లి నారాయణ బాపయ్య లతూపాటు పలువురు పాల్గొన్నారు



# నరేందర్ రెడ్డి గెలుపు కోసం విస్తృత ప్రచారం

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విద్యావంతుడు ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దుగ్యాల సంతోష్ రావు అన్నారు మంగళవారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని పట్టభద్రుల ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు విద్యావంతుల పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో గల గళం ఎత్తి పరిష్కరిస్తాడన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం వల్ల సమస్యలు పరిష్కారం కావడానికి నరేందర్ రెడ్డి గెలుపు చాలా అవసరం అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి మాజీ ఉపసర్పంచి కోరు కంటి వెంకటేశ్వరరావు నాయకులు విద్యాసాగర్ మామిడాల రమేష్ అమ్ముల రాజమల్లు వెంకటేష్ గౌడ్ తాటి పెల్లి సతీష్ బాబు అమ్ముల రమేష్ ఇస్తారి లతోపాటు పలువురు పాల్గొన్నారు

# మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఇంటర్మీడియట్. మరియు పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్



ఇంటర్మీడియట్, పదవతరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 5 నుండి 25 మార్చి వరకు ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 38 కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తామని, 8743 మంది మొదటి సంవత్సరం, 9726 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు రాయవలసి వుంటుందని తెలిపారు. ఇందుకు 38 మంది చీఫ్ సూపరింటెండెంట్, 38 మంది డిపార్టుమెంటల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్, 6 సీటింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పదవ తరగతి వార్షిక పరీక్షలు జిల్లాలో 64 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందులో 6127 మంది బాలురు, 6452 మంది బాలికలు పాల్గొన నున్నారనీ తెలిపారు. 16 వొకేషనల్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగి దాని తెలిపారు. ఐదుగురు రూట్ అధికారులు, 22 మంది కస్టోడియన్స్, 22 జాయింట్ కస్టోడయన్స్, 11 మంది సి సెంటర్ కస్టోడయాన్స్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్, 12 సీటింగ్ స్క్వాడ్, 698 మంది ఇన్విజిలేటర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు గ్రామీణ, ఇతర ప్రాంతాల నుండి పరీక్షల సమయానికి కేంద్రానికి చేరుకునేందుకు ఆయా సమయానికి బస్సులను ఆయా రూట్లలో నడపాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో ఒక ఎఎన్ఎం లను అవసరమైన మందులతో నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ కార్యక్రమాలు ప్రతీ రోజు నిర్వహించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. జవాబు పత్రాలను %దీచీూా% సిస్టమ్ ప్రకారం పోస్టాఫీసు లలో స్వీకరించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం, జిల్లా విద్య శాఖాధికారి రాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, ఆర్టీసీ, పోస్టల్, ట్రెజరీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేడు మహాశివరాత్రి కి ముస్తాబైన శివాలయాలు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

పండుగను పురస్కరించుకొని ఎలిగేడు మండలం రాముల పల్లె శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయం మండల కేంద్రంలోని శివాలయం సుల్తాన్పూర్ గ్రామంలోని శ్రీ రామచంద్ర స్వామి దేవాలయాలలో శివరాత్రి సందర్భంగా దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో 26న కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి తెలిపారు ఉదయం సుప్రభాత సేవ ధ్వజరోహణం అభిషేకం ఎదురుకోళ్లు రుద్రాభిషేకం క్షీరాభిషేకం అఖండ దీపారాధన జాగరణలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించాలని అన్ని గ్రామాల్లోని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు



# ఆరోగ్యశ్రీ ద్వారా క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్యం

మలక్ పేట యశోద హాస్పిటల్ లో క్యాన్సర్ కు ప్రత్యేక వైద్య సేవలు ఎంఆర్ లినాక్ వంటి అత్యధిక రేడియేషన్ యంత్రాలతో చికిత్స -సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ నివాళిక ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 25) సూర్యాపేట



: హైదరాబాద్ లోని మలక్ పేట యశోద ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ ఆర్.నివాలిక,హాస్పిటల్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని జాజు హెూటల్ లో మలక్ పేట యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నివాలిక మాట్లాడుతూ భారతీయ మహిళల్లో సాధారణంగా కనిపించే క్యాన్సర్లలో గర్భాశయ క్యాన్సర్ రెండవ అతి సాధారణ క్యాన్సర్ అని అన్నారు.రాష్ట్రంలో కూడా గర్భాశయ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని,ఈ వ్యాధి మహిళల ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీయటంతో పాటు వారి కుటుంబాలను కూడా చిన్నాభిన్నం చేస్తుందన్నారు.మలక్ పేట యశోద ఆసుపత్రిలో అత్యంత అధునాతనమైన రేడియేషన్ థెరపీ పద్ధతులను ఉపయోగించి అనేకమంది గర్భాశయ క్యాన్సర్ రోగుల ప్రాణాలు కాపాడుతున్నట్లు తెలిపారు. 2018 నుండి 2022 సంవత్సరాల మధ్య కాలంలో పలు కారణాలతో సూర్యాపేటకు చెందిన ఐదుగురు రోగులు తమ ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు.వివిధ విధానాల్లో వారికి సమగ్రంగా పరీక్షలు చేయగా ఆ ఐదుగురు రోగులకు గర్భాశయ స్క్వామస్ సెల్ కార్సినిమాగా నిర్ధారణ అయినట్లు చెప్పారు.వారిలో ప్రతి ఒక్కరికి ఐదు నుండి ఆరు వారాలు ఆధునాతన రేడియేషన్ థెరపీ, వారానికోకసారి కీమో థెరపీ, మూడు వారాల బ్రాకీ థెరపీలతో కూడిన ప్రత్యేక చికిత్సను అందించడం జరిగిందన్నారు.సూర్యాపేట ప్రాంతానికి చెందిన ఈ ఐదుగురు భిక్షమమ్మ, మైసమ్మ, మంగమ్మ, విజయలక్ష్మి, నరసమ్మ పూర్తిస్థాయిలో ఆరోగ్యంగా ఉండటం విశేషమని అన్నారు.వీరందరికి యశోద హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తిస్థాయిలో ఉచిత చికిత్సను అందించామన్నారు. చికిత్స చేయించుకున్న ఐదారు సంవత్సరాల తర్వాత కూడా వారి ఆరోగ్యం పూర్తిస్థాయి నిలకడగా ఉందన్నారు.యశోద హాస్పిటల్ లోని అత్యాధునిక రేడియేషన్ అంకాలజీ విభాగం దేశంలో మొట్టమొదటి సమర్థవంతమైన, ఆధునాతన చికిత్స సౌకర్యాలు కలిగిన విభాగమని తెలిపారు.ఎంఆర్ లికాన్ వంటి అనేక అత్యాధునిక రేడియేషన్ యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఆ హాస్పిటల్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ తమ ఆసుపత్రి నందు అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.నిపుణులైన యశోద వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టమైన వ్యాధులకు కూడా చికిత్స అందించడం జరుగుతుందన్నారు.ఆరోగ్యశ్రీ ద్వారా తాము అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం లక్ష్మణ్ శ్రీకాంత్, సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ శ్రవణ్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ రాఘవ్ తదితరులు పాల్గొన్నారు.



# స్వామీ నాయక్ మృతదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కస్న తండ మాజీ సర్పంచ్ బానోత్ రవి , తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు బక్కీ అశోక్ , వారితోపాటు పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ దునూరి సాయి కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్, ఉపసర్పంచ్ తులసిరామ్, పీసరి బిక్షపతి, బానోత్ వెంకన్న, ప్రసాద్ చిన్నకోర్పోలు మాజీ ఉపసర్పంచ్ హరిలాల్ శ్రీనివాస్ తదితులు మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు

# పిట్టలగూడెం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



మండలంలోని పిట్టలగూడెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు అధికారులుగా ఉపాధ్యాయులుగా ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు విద్యాశాఖ మంత్రిగా రక్షిత, కలెక్టర్ గా అనూష, మండల అభివృద్ధి అధికారిగా సిరి చందన, మండల విద్యాధికారిగా అజయ్ సింహ, ప్రధానోపాధ్యాయులుగా శుభాని, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కనపల్లి నరసింహ, ఉపాధ్యాయులు పో రెడ్డి నాగలక్ష్మి ,పోరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన సిఐ అశోక్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని చింతిర్యాల గ్రామంలో దక్షిణ కాశీగా పేరుందిన శివాలయంలో ఈనెల 26, 27, 28 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న మహా శివరాత్రి మహెూత్సవాల ఏర్పాట్లను మంగళవారం అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి పరిశీలించారు. ఆలయ పరిసరాలు, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలను సందర్శించి పలు సూచనలు చేశారు. దర్శనానికి వచ్చే సందర్శకులకు క్యూ లైన్లు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. చక్రతీర్థ స్నానాల రోజున గోదావరి నదిలో స్నానానికి అనుకూలంగా ఉండే ప్రదేశాలను పరిశీలించారు.భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు




ఉమ్మడి మెదక్ ఆదిలాబాద్ కరీంనగర్ నిజాంబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసిల్దార్ బషీరుద్దీన్ ఎంపీడీవో భాస్కర్ రావులు అన్నారు మంగళవారం ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించారు గురువారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలిగేడు మండలంలోని 882 మంది పట్టభద్రులు 13 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు ఏర్పాట్లను పరిశీలించారు వీరి వెంట ఎంపీ ఓ అరీఫ్ హుస్సేన్ కాంప్లెక్స్ హెచ్ఎం గంద్ర దేవేందర్ రావు పంచాయతీ కార్యదర్శి అంజలీలు ఉన్నారు

# వారిని బయటకు తీసుకరావడానికి సర్వశక్తులు ఉపయోగిస్తాం - మంత్రుల బృందం

సహాయ చర్యలలో భాగస్వామ్యమైన శాఖలు, సంస్థలతో సమీక్ష సమావేశం
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




శ్రీశైలం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాద సంఘటనలు చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావడానికి దేశంలో అందుబాటులో ఉన్న అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణా రావు లు స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆద్వర్యంలోని మంత్రులబృందం నేడు ఎస్ ఎల్ బి సి ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయ కార్యక్రమాలను నేడు స్వయంగా అంచనా వేశారు. అనంతరం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణలు ప్రాజెక్ట్ స్థలంలోని జేపి కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్బంగా ప్రమాద సంఘటన జరిగిన విధానాన్నిరాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ తోసహా సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ, ఈ సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న వివిధ ఏజెన్సీల ప్రతినిధులు వివరించారు. ఎస్.ఎల్బీ.సి సంఘటన స్థలంలో 40 నుండి 50 మీటర్ల మేర బురద నిండుకుందని తెలిపారు. ఈ దుర్ఘటనలో 42 మంది సురక్షితంగా బయటికి రాగా, 8 మంది లోపల చిక్కుకున్నారని వివరించారు. బురద నీటిని వెలికి తీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నామని వివరించారు. ఎడమకాలువ టన్నెల్ లో 11 కిలోమీటర్ల తర్వాత నీటితో కలిగివుందని, అయినప్పటికీ 11 .5 కిలోమీటర్ల దూరం వరకు వివిధ ఏజెన్సీల రక్షణ బృందాలు వెళ్లగలిగాయని వివరించారు. 13 .50 కిలోమీటర్ల వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బీ.ఎం ) ఉందని, అక్కడికి వెళ్లే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నామని అన్నారు. ఇక్కడినుండి ఎయిర్ సప్లై పైప్ లైన్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైనదని అన్నారు. సొరంగంలో ఎంత దూరం వరకు బురద, నీరు ఉందనేది జీ.ఎస్.ఐ., ఎం.జీ.ఆర్.ఐ లు అధ్యయనం చేస్తున్నాయని వెల్లడించారు. చివరి 40 మీటర్లలో నీరు, బురద మట్టి తో ఉందని ఏవిధమైన రాళ్లు, ఇతర ఘన పదార్థాలు ఉన్నట్టు కనిపించడం లేదని స్పష్టం చేశారు. 15 అడుగుల ఎత్తులో, 200 మీటర్ల వరకు ఈ బురద ఉందని అన్నారు. ప్రస్తుతం టన్నెల్ లో 10 వేల ఘనపుటడుగుల (క్యూబిక్ మీటర్లు ) బురద ఉందని ప్రాథమికంగా అంచనా వేశామని, ఈ బురదనీటిని బయటికి తీయడమే ప్రధాన సవాలుగా ఉందని పేర్కొన్నారు. కన్వేయర్ బెల్ట్ కు మరమత్తులు జరుగుతున్నాయని, ఈ కన్వేయర్ బెల్ట్ కు రేపు సాయంత్రం లేదా ఎల్లుండి లోగా మరమత్తులు పూర్తవుతాయని తెలిపారు. ఈ కన్వేయర్ బెల్ట్ ద్వారా గంటకు 800 టన్నుల ఘణపుతడుల బురదను బయటికి తీయ వచ్చని అన్నారు. వీటిని మరింత త్వరిత గతిన వెలికి తీయడానికి అక్కడికి వెళ్లగలిగే జేసీపీ లను తీసుకు పోయేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టన్నెల్ లో గంటకు 3600 నుండి 5000 లీటర్ల ఊట నీరు వస్తుందని తెలిపారు. లోపలినుండి నీటితోపాటు, బురదను కూడా బయటికి తీయడానికి ఒకే పైప్ లైన్ వినియోగించనున్నామని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణా శాఖ స్పెషల్ సి.ఎస్. అర్వింద్ కుమార్, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషరాఫ్ అలీ, స్పెషల్ ఆఫీసర్ ఈ. శ్రీధర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఐ.జి చౌహాన్, ఎల్. అండ్ టి టన్నెల్ రంగ నిపుణులు క్రిస్ కూపర్, రాబిన్స్ కంపెనీ ప్రతినిధి గ్రేన్ మేకర్డ్, ఉత్తరాకండ్ లో ఇలాంటి దుర్గటనలో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన నిపుణుల బృందం, జేపీ కి చెందిన పంకజ్ గౌర్, నేవీ కి చెందిన మరికోస్, ప్రసాద్, ఆర్మీ కల్నల్ వికాస్, కల్నల్ సురేష్, మోర్త్ డైరెక్టర్ అన్ను కల్కు, ఎన్డిఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, అగ్నిమాపక శాఖ రీజినల్ ఫెయిర్ ఆఫీసర్ సుధాకర్ రావు, హైడ్రా కు చెందిన పాపయ్య, ఎస్సీసీఎల్ అధికారి సదానందం,, ఉత్తర కాశీ టన్నెల్ రెస్క్యూ ర్యాట్ మైనర్స్ గ్రూప్ ప్రతినిధి ఫిరోజ్ కురేషి, నవయుగ కు చెందిన జై.వి. ఎల్.ఎన్ కుమార్, ఇతర ఉన్నతాధికారుల బృందం హాజరయ్యారు.

# ఐటీఆర్ఆర్ఓడిడి ఎస్ఓసిహెచ్ సంస్థ ఆధ్వర్యంలో కృష్ణవేణి పాఠశాలలో అవగాహన మరియు మార్గ నిర్దేశక కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్






రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో ఐటిఆర్ఆర్ఓడిడి సంస్థకు చెందిన సభ్యులు వీరు పుట్టుకతోనే అందులు అయినప్పటికీ, మేము డిగ్రీ మరియు ఉన్నత విద్యను పూర్తి చేశామని తెలియజేస్తూ మాలో ఉన్న అంగవైకల్యాన్ని అధిగమించి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ అంగవైకల్యాన్ని లోపంగా భావించకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నామని తెలియజేస్తూ అలాగే విద్యార్థులు కూడా చిన్నప్పటి నుంచి మంచి సుగుణాలు అలవర్చుకోవాలని తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల గౌరవభావంతో మెలగాలని ప్రతి ఒక్కరితో ప్రేమపూర్వకంగా వ్యవహరించాలని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పాఠశాల విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు సభ్యులు మాట్లాడుతూ మన భారతదేశంలో ఎక్కడ కూడా అంధుల వృద్ధాశ్రమం లేదని త్వరలో హైదరాబాదులో వృద్ధాశ్రమం నిర్వహిస్తామని చెబుతూ వాటికి కావలసిన కొంత ఆర్థిక సహాయం అందజేయాలని విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు ఐటిఆర్ ఆర్ఓడిడిఎస్ ఎస్ఓసిహెచ్ సభ్యులు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బీసీలకు న్యాయం చేయాలి

బిఆర్ఎస్ పార్టీ జిడబ్ల్యుఎంసి 41వ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



కేంద్రంలోని బీజేపీ,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నాయని మహమ్మద్ అలీ మండిపడ్డారు.స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏండ్లు సమీపిస్తున్నా బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ,చట్టసభలలో రిజర్వేషన్స్ లేకపోవడం తీవ్ర బాధాకరమన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు తమ న్యాయమైన హక్కుల సాధనకు,రాజ్యాధికారంలో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కించుకునేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధమవ్వాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.దేశ జనాభాలో 50 శాతానికి పైగా ఉండి కూడా అన్ని రంగాలలో అన్యాయానికి గురి కావడం శోచనీయ మన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014లో ఒకే ఒక రోజు జరిపించిన సమగ్ర కుటుంబ సర్వే దేశంలోని అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందిందని,ఆ రోజు దేశ విదేశాలలో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు తరలివచ్చి సర్వేలో భాగస్వాములైన విషయాన్ని గుర్తు చేశారు. శాస్త్రీయంగా,సమగ్రంగా,అర్థవంతంగా ఎస్ కేఎస్ జరిగిందని,అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి బోగస్ సర్వే చేయించారని విమర్శించారు.పదేళ్ల కాలంలో జనాభా 13.5శాతం పెరుగుతుందని,ఆ లెక్కన చూస్తే తెలంగాణ జనాభా 4 కోట్ల 30 లక్షలు ఉంటుందని స్పష్టం చేశారు.అయితే,కాంగ్రెస్ ప్రభుత్వం జరిపించిన సర్వేలో 3 కోట్ల 70 లక్షలు మాత్రమే చూపించడం క్షమించరాని తప్పని,రాష్ట్రం మొత్తం జనాభాను,బీసీలలోని అన్ని కులాల జన సంఖ్యను తక్కువ చేసి చూపి అణచివేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లు వెంటనే స్పందించి బీసీల పక్షాన నిలబడి ముఖ్యమంత్రిని నిలదీయాలని,లేనిపక్షంలో భవిష్యత్ తరాలు క్షమించవని హెచ్చరించారు.రీసర్వేను 3.1శాతానికి మాత్రానికే పరిమితం చేయకుండా,ప్రజలందరిని భాగస్వాములను చేయాలని డిమాండ్ చేశారు.పీసీసీ అధ్యక్షుడు మహేష్,మంత్రి పొన్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి చేయాలని సలహా ఇచ్చారు.ఏపీలో పవన్ కళ్యాణ్ ప్రబల రాజకీయ శక్తిగా ఎదిగారని,మన రాష్ట్రంలో కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్న బీసీలలోని ఇతర కులాల వారితో స్నేహపూర్వకంగా ముందుకు సాగుతూ రాజ్యాధికారం వైపు అడుగులేద్దామని సూచించారు.అవసరమైన ప్రతీ సందర్భంలో మన సంఘటిత శక్తిని ప్రదర్శించాలని,ఐకమత్యమే మహా బలమని గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.చట్టసభలలో 33శాతం,స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్స్,కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ సాధనకు,బోగస్ సర్వే నివేదికను తిప్పికొడుతూ బీసీలంతా ఐకమత్యంతో నడవాలని తెలిపారు.

# ఏడుపాయల జాతర ఉత్సవాలకు...

అదనంగా మరో 2 కోట్ల రూపాయలు- ముఖ్యమంత్రి తో చర్చించి నిధులను విడుదల చేయించిన ఎమ్మెల్యే - జాతర ఉత్సవాల్లో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు ఉండద్దు- 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం- బిజేపి పార్టీ చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని మేధావులు తిప్పికొడుతున్నారు- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)



తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గాభవాని దేవస్థానం మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అదనంగా మరో 2 కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చినట్లు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలిపారు. మంగళవారం మెదక్ నియోజక వర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పాల్గోన్న వివిధ సమావేశ కార్యక్రమంలో ఆయన ఒక ప్రకటనలో పేర్కోన్నారు. 26వ తేదీ నుండి జరగనున్న ఏడుపాయల దేవస్థానంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు దాదాపు 15 లక్షల మంది నుండి 20 లక్షల మంది రానున్న నేపథ్యంలో భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కల్గకుండా ఉండేందుకు ముందు చూపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి మరో 2 కోట్ల రూపాయలు అదనంగా నిధులను తీసుకువచ్చినట్లు ఆయన పేర్కోన్నారు. జాతర ఉత్సవాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలిరేపటి నుండి జరగనున్న ఏడుపాయల దుర్గభవాని దేవస్థానంలో జరగబోయే మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు వచ్చే తెలంగాణ రాష్ట్రమే కాకుండా కర్నాటక, మహారాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుంటా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని జిల్లా అధికారులకు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సూచించారు. భక్తులు స్నానాలు చేసే స్నాన గట్టాల వద్ద ముందస్తు బందోబస్తుగా గజ ఈతగాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. జాతరలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలిరేపటి నుండి జరగబోయే ఏడుపాయల జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా... ట్రాఫిక్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని... జాతరలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలి జిల్లా పోలీస్ యంత్రాంగానికి మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సూచించారు. ఎప్పటికప్పుడు జాతర ఏర్పాట్లతో పాటు జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాలపై సమీక్షించాలని ఆయన సూచించారు.

# ఆధ్యాత్మిక శోభతో ఘనంగా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహా శివరాత్రి జాతర నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశం

ప్రజాగొంతుక (పాపన్నపేట ఫిబ్రవరి 25)



మహాశివరాత్రి ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తిగత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అసౌకర్యం కలవకుండా విస్తృత ఏర్పాట్లుఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి సందర్భంగా జాతర ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి , డీఎస్పీప్రసన్న కుమార్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ఏడుపాయల హరిత హోటల్ నందు రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజమహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను వనదుర్గ అమ్మవారి పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు.ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలిఏడుపాయల అమ్మవారి క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు. జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు.మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్లు2అగ్నిమాపక వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం ఒక హాస్పిటల్ తో పాటు 10వైద్య శిబిరాలు, 4 అంబులెన్స్ లు, 251మంది వైద్య సిబ్బందివివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ 400 బస్సులు, టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులుఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 సంచార బృందాలు, 2 చెక్ పోస్టులు, 144 త్రాగునీటి నల్లాల యూనిట్లు, 476 శౌచాలయాలు, 12 జల్లు స్నానాలు, 27 ట్యాంకర్లు సిద్ధంచెత్త సేకరణ కోసం 598 మంది పారిశుధ్య కార్మికులు 8 ట్రాక్టర్లు, 5 ఆటోలు సిద్ధం చేశారు,పోలీసు బందోబస్తు...జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ముగ్గురు డీఎస్పీలు, 20మంది సీఐలు, 61మంది ఎస్సైలు, 45మంది ఏఎస్సైలు, 96మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 301మంది కానిస్టేబుళు ,, 91మంది మహిళా కానిస్టేబుళ్లు, 252మంది హోంగార్డులు, 14మంది మహిళా హోంగార్డులు మొత్తం 883మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.

# తోపన్ పల్లి గోట్లకొండ గ్రామం లో విద్యుత్ అధికారుల పొలం బాట

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తోపన్ పల్లి గొట్లకొండ గ్రామాలలో విద్యుత్ అధికారుల పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఏ డి ఈ మరియు ఏఈ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలపై భద్రతా జాగ్రత్తలను రైతులకు అవగాహన పెంపొందించడానికి విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు ఇందులో కరెంటు సరఫరా , వోల్టేజ్ గురించి వ్యవసాయ మోటార్లకు సంబంధించిన విషయాల పై ఆవగాహన కల్పిస్తున్నామని తెలిపారు రైతులు స్విచ్ బోర్డు మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించాలని ప్రమాదాల భారీన పడకుండా జాగ్రత్త వహించాలని తెలిపారుజీరో విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఇందులో తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచుతున్నామని ఎర్తింగ్ సరిగ్గా ఉండేటట్లు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ప్రమాదబరితంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని హార్వెస్టర్ల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలతో పాటు ఎక్కడైతే లైన్లు తక్కువ ఎత్తులో ఉన్న వాటి స్థానాలలో 9.1 మీటర్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు తద్వారా ఎత్తు పెరిగి ప్రమాదాలను నివారించగలుతామని చెప్పారు రైతులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉన్నదని ఎల్లప్పుడూ వినియోగదారునికి అత్యుత్తమ సేవలు అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని తెలిపారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఫిబ్రవరి 25



హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని నేరేడుపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. ఒకరికొకరి యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆనాడు బోధించిన గురువుల విద్యాబుద్ధులు, క్రమశిక్షణ వల్ల వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు వినుకొండ సీతారామన్న, బెజ్జంకి పూర్ణ చారి, ప్రదీప్ కుమార్, జయపాల్ రెడ్డి, జీవన్ కుమార్, రాజేష్, సతీష్, కిషోర్, శ్రీధర్, మజినీత్, విద్యాసాగర్, ఆజాద్, రాజు, ప్రభాకర్, స్వాతి, సంధ్యారాణి, జ్యోతి, కవిత, ప్రణీత, సుమలత తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులపై సవతి తల్లి మాటలు మానుకోవాలి

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో రైతులపై మాట్లాడిన మాటలు సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నాయని 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకుబ్ విమర్శించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు రైతు రుణమాఫీ,సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ తో కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి అండగా నిలిచారని దాన్ని జీర్ణించుకోలేక దయాకర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతుల పక్షపాతి గా సీఎం రేవంత్ రెడ్డి విప్లవాత్మక మార్పులు చేస్తూ రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.పదేళ్లలో రైతుల గురించి ఏనాడు పట్టించుకోని ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఇప్పుడు రైతులు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు.రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత టిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు.ఇకనైనా దయాకర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని కలకోట్ల యాకూబ్ హితువు పలికారు.



# "విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి"

"ఏ.జి.హెచ్.ఎస్ అనంతోగులు ఘనంగా ఫేర్వెల్"

ఆళ్లపల్లి/భద్రాద్రి/ప్రజా గొంతుక న్యూస్:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం ఏ జి హెచ్ ఎస్ అనంతోగు పాఠశాలలో ఫేర్వెల్ ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జి సి డి ఓ మంగతాయారు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఒక్క చదువుతోనే జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చు అని విద్యార్థులతో చదువు యొక్క ప్రాముఖ్యతని వివరించారు తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో పిల్లలు చాలా ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సబ్జెక్ట్ టీచర్స్ పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది



# జిల్లాస్థాయి రెజ్లింగ్ లో సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

అభినందించిన ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 25 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామపంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 7వ తరగతి చదువుతున్న వి హర్షవర్ధన్ మరియు అబ్దుల్ అయాన్ ఈనెల 21న త్రీ ఇంక్లైన్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా రెజ్లింగ్ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లోమాస్టర్ వి హర్షవర్ధన్ 3 కేజీ విభాగంలో స్వర్ణం, మాస్టర్ అబ్దుల్ అయాన్ 36%ఖ+% విభాగంలో రజిత పథకం సాధించాడు 3వ తరగతి చదువుతున్న సిహెచ్ జైదీప్ ఈనెల 23న ఎంపవర్మెంట్ సెంటర్, హనుమాన్ బస్తీ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి రాష్ట్ర తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో మాస్టర్ సిహెచ్ జయదీప్ కట్ ఈవెంట్ లో( 8 సంవత్సరాల వయసు గ్రూప్ ) స్వర్ణం సాధించాడుఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ వీరిముగ్గురిని అభినందించారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు


# అక్రమంగా తొలగించిన బిక్నూర్ టోల్ ప్లాజా కార్మికులను పనిలోకి తీసుకోవాలి సీఐటీయూ డిమాండ్

చట్టవిరుద్య కార్య కార్యక్రమాలకు పాల్పడుతున్న సబ్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

బిక్నూర్ టోల్ ప్లాజా కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం తప్పదు

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్






ఏసీఎల్ లేబర్ కమిషనర్ లెటర్ ఇవ్వడం జరిగింది బిక్నూర్ టోల్ ప్లాజాలు పనిచేస్తున్న 77 మంది కార్మికులకు సంబంధించి విధుల్లోకి తీసుకోవాలని అందులో కొంతమందిని వీధిలోకి తీసుకొని 38 మందిని మాత్రమే తొలగించడం ఇది విరుద్ధం ఈ. పి. ఎఫ్.ఈ ఎస్. ఐ గత తొమ్మిది ఏళ్లుగా అమలవుతుంది కొత్తగా వచ్చిన తాడేపల్లిగూడెం నుంచి టి పి ఆర్ కంపెనీ నుండి మధ్యవర్తి కాంట్రాక్టర్ గా భోగేశ్వరరావు వచ్చినాడు ఇక్కడ ప్రకాష్ మేనేజర్ గా ఉన్నాడు ఇతను కార్మికులను అనేక ఇబ్బందులు గుర్తిస్తున్నాడు ఆయన పోలీస్ కేసులు పెట్టించి టోల్ ప్లాజా వద్ద అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడు 144 సెక్షన్ పెట్టి కార్మికులపై అక్రమ కేసులు బనాయిస్తూ వారి డ్యూటీలోకి తీసుకోకుండా వారి కుటుంబాలను రోడ్డుపాలన చేసినారూ అలాగే స్థానికులైన ప్రజలకు టోల్ ప్లాజా నుండి పోకుండా టోల్ ప్లాజా వద్ద ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడు స్థానికులు అవసరం నిమిత్తం బిక్నుడు దాటాలంటే టోల్ ప్లాజా వద్ద జరుగుతున్న అక్రమాలకు భయపడుతున్నారు దీనిలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు కలగజేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇప్పటికైనా న్యాయం చేయాలి స్థానిక నాయకులు కార్మికులకు అన్యాయం చేస్తున్నారు ఇది సరైన పద్ధతి కాదు దీని రాజకీయపరంగా కాకుండా కేవలం కార్మికుల గా చూడాలని దీంట్లో రాజకీయ పార్టీల ప్రమేయము ఉండవద్దని కార్మికుల కుటుంబాలు బజార్లులో పడుతున్నాయని కార్మికుల కుటుంబాల పొట్ట కొట్టద్దని ఈ సందర్భగా తెలియజేశారు ఇప్పటికైనా టోల్ ప్లాజా యజమాన్యం మధ్యవర్తితో కాకుండా నేరుగా వచ్చి స్థానిక ప్రజలకు కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని తాడేపల్లిగూడెం నుంచి వచ్చిన భోగేశ్వర్ వ్యతిరేకంగా టోల్ ప్లాజా అరాచకాలు ప్రజలకు తెలిసి విధంగా లేనిపక్షంలో మండల స్థానిక ప్రజలను కార్మికులను ఐక్యం చేసి సిఐటియు గా పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కర్యక్రంలో %ఎ% రాజనర్సు సీఐటీయూ జిల్ల నాయకులు టోల్ ప్లాజా నాయకులు.. నర్సాగౌడ్. రాజశేఖర్. జి ప్రభాకర్. రాజు పి నరేష్.పనస నరేష్. తదితరులు పాల్గొన్నారు



# ఉమా మహేశ్వర దేవాలయానికి చల్లా లక్ష్మీ కాంత్, శృతి దంపతులు 5,116 రూ.విరాళం

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 25) సూర్యాపేట:

పట్టణంలోని తొమ్మిదో వార్డ్ సైనికపురి నందు అమృత పార్క్ లోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నకు రంగులు వేయించుటకు 5,116రూపాయలు విరాళం మంగళవారం అందజేసినట్లు ఆర్య వైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మికాంత్, శృతి దంపతులు తెలిపారు.దేవాలయానికి రంగుల నిమిత్తం నాలుగేళ్లుగా విరాళం అందజేస్తున్నట్లు చెప్పారు. సేవా దృక్పథంతో దేవాలయానికి విరాళం అందజేయడం హర్షణీయమని దేవాలయం కమిటీ సభ్యులు అన్నారు.

# నో బర్డ్ బ్లూ..చికెన్ తినండి ఆరోగ్యంగా ఉండండి

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ధారణ చేత చికెన్ తినడంలో ఎలాంటి ప్రమాదం లేదని నిరూపణ కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):





వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని పెద్ద గేటు ప్రధాన చౌరస్తాలో పరిగి వెన్ కబ్ చికెన్ సెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ధారణ చేత చికెన్ తినడంలో ఎలాంటి ప్రమాదం లేదని నిరూపణ చేయడంతో చికెన్ ప్రియులకు చికెన్ పకోడీ,ఉడకపెట్టిన గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిగి వెన్కోబ్ చికెన్ సెంటర్ అసోసియేషన్ మేనేజర్ మాట్లాడుతూ చికెన్ తినడం వల్ల ఎలాంటి ప్రమాదం లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ బర్డ్ ఫ్లూ పై నిర్ధారణ చేయడం జరిగిందని తెలిపారు.కాబట్టి ఎలాంటి సందేహాలు లేకుండా చికెన్ ప్రియులు చికెన్ తిని ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ సూపర్ మార్కెట్ చైర్మన్ బాలాజీ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, పెద్ద గేట్ ప్రధాన చౌరస్తా చికెన్ సెంటర్ అసోసియేషన్ యాజమాన్యం,తదితరులు పాల్గొన్నారు.

# విధినిర్వాహణలో అలసత్వం వద్దు ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలి

మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్.ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా





మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి) ఆదేశాల మేరకు ఏమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికలలో భాగంగా 27 వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా బ్యాలెట్ ల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద మరియు తిరిగి స్ట్రాంగ్ రూమ్ కి చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు మరియు సిబ్బందితో సిసిసి నస్పూర్ లోని ఏ ఎస్ ఆర్ కన్వెన షన్ హాలు లో సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ భూత్ల వద్ద, ఇతర డ్యూటీ లు , రూట్ మొబైల్స్ ఇంచార్జి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు.ఈ సందర్భంగా డిసీపీ భాస్కర్ ఏపీఎస్ మాట్లాడుతూ. ఎన్నికలు ప్రశాంతంమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా అధికారులు సిబ్బంది ఎన్నికల విధుల నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ పట్ల, చేయవలసిన విధుల పట్ల, మొబైల్ పార్టీల నందు, పోలింగ్ సమయం పట్ల వివిధ అంశాలతో కూడిన పూర్తి అవగాహనను సిబ్బందికి అందించడం జరిగింది. ఎన్నికల విధులలో సిబ్బంది ఎవ్వరూ కూడా అలసత్వం చూపరాదని, ఎన్నికల నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఏ చిన్న సంఘటన జరిగడానికి ఆస్కారం ఉన్న వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. రూట్ మొబైలు అధికారులు డి ఆర్ సి సెంటర్ నుండి బ్యాలెట్ లు తీసుకున్న నుండి పోలింగ్ స్టేషన్ కు వెళ్ళే వరకు, పోలింగ్ అనంతరం తిరిగి డి ఆర్ సి సెంటర్ కు చేరేవరకు ఎట్టి పరిస్తితులల్లోనూ వదిలి వెళ్లరాదన్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రజలకు 100 మీటర్ల పరిధిలో గూమి కూడకుండా, ఓటర్ల క్రమబద్ధీకరణతో క్యూలైన్లను పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది వద్ద తాము నిర్వహించే పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చే ఉన్నతాధికారుల మొబైల్ నెంబర్లను ముందుగానే తీసుకోవాలని సూచించారు. రూట్ మొబైల్స్ నందు సిబ్బంది రిసెప్షన్ సెంటర్ కు వచ్చేంతవరకు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉందని సమాచారం వచ్చిన వెంటనే దగ్గర లో ఉన్న రూట్ మొబైల్ సిబ్బంది స్పందించి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలి. సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, సీఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ఉమ్మడి మెదక్ నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దుగ్యాల సంతోష్ రావు అన్నారు. ఎలిగేడు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని పట్టభద్రుల ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచి వెంకటేశ్వరరావు రమేష్ అమ్మల రాజమల్లు వెంకటేష్ విద్యాసాగర్, సతీష్ బాబు, అమ్ముల రమేష్ పలువురు పాల్గొన్నారు.




## దేవలమ్మ నాగవరం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఇందులో విద్యార్థులు వినయ్ ప్రధానోపాధ్యాయుడుగా, గోలి శ్రీ ప్రణతి విద్యాశాఖ మాత్యులుగా,గుర్రం వివేక్ వర్ధన్ జిల్లా విద్యాశాఖాధికారి గా,మైత్రి కలెక్టర్ గా, ఎంఎల్ఏ గా చరణ్ తేజ, లక్ష్మి ప్రసన్న ,జయశ్రీ,దుర్గాభవాని సంజన,అయేషా ఇలా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి గురువారావు సీనియర్ ఉపాధ్యాయులు శివజ్యోతి శ్రీలత,ఉస్మాన్ గీతారాణి శ్రీలత నిర్మలరాణి అంజయ్య విజయ పాల్గొన్నారు.ఎంఈవో గురువారావు మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు,భావి జీవితంలో ఎదగడానికి డ్రీమ్ బిల్డ్ కావడానికి ,ఉత్సాహవంతులుగా బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడతాయని తెలియచేశారు.ప్రతిభని,నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు కూడా అందచేశారు.కన్నుల పండుగ గా జరిగిన ఈ కార్యక్రమంలో అందరూ ఆనందంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం

ఇద్దరు వ్యక్తులు మరణం, ఒకరు పరిస్థితి నిలకడ

ప్రజాగొంతుక న్యూస్ ఫిబ్రవరి 25, కీసర ప్రతినిధి.



కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. 24.02.2025న 19:30 గంటలకు గూడూరు చంద్రశేఖర్ తండ్రి లక్ష్మయ్య వయస్సు: 32 సంవత్సరాలు, జిల్లా: దర్జీ, తన తమ్ముడు మత్స్యగిరి వయస్సు: 27 సంవత్సరాలు, అల్లుడు శ్రీను, జిల్లా: సంతోష్ వయస్సు: 17 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి, కీసర గ్రామంలోని తన బంధువుల ఇంటికి ముగ్గురు కలిసి తన బైక్ మీద వెళ్ళి తిరిగి, వారు యాద్గార్‌పల్లి మీదుగా ఇంటికి తిరిగి వెళుతుండగా, ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్ చీర్యాల్ సమీపంలోకి చేరుకున్నప్పుడు, అదే సమయంలో బ్రదర్ నెం: %ూ 08 జీజీ%9549 కారు డ్రైవర్ కారును అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి ఎదురుగా నుండి మస్యగిరి బైక్‌ను ఢీకొట్టాడు. అప్పుడు ముగ్గురు బండి మీద నుండి క్రింద పడిపోయారు, దీని కారణంగా గూడూరు చంద్రశేఖర్ అక్కడికక్కడే మరణించగా, మత్స్యగిరి రాత్రి 21:54 గంటలకు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినాడు. శ్రీను ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం....సీసీ రోడ్డు పనులకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 25 (ప్రజాగొంతుక):



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.మంగళవారం శేరిలింగంపల్లి,కొండాపూర్ డివిజన్ లలో రూ.1 కోటి 30 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్ లతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని భాగ్య లక్ష్మీ నగర్ ఫేస్ 2, ఆలిండ్ కాలనీలలో రూ. 65 లక్షల రూపాయలతో,కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్, ప్రేమ్ నగర్ %ూ% బ్లాక్ కాలనీలలో రూ. 65 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. కాలనీలు, బస్తీలను చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. శేరిలింగంపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కాంట్రాక్ట్ కార్మికునికి సహ ఉద్యోగులు వితరణ.

ఏజిఎం రామకృష్ణ చేతుల మీదుగా అందజేత. భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 25/ సామాజిక తెలంగాణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (రుద్రంపూర్) సివిల్ డిపార్ట్ మెంట్ కొత్తగూడెం ఏరియాలో వాటర్ సప్లైకాంట్రాక్ట్ కార్మికునిగా పనిచేయుచున్న కదారి సంపతి అనేవ్యక్తి ఆనారోగ్యముతో అనగా బ్రేయిన్లో గడ్డ కావాడంవల్ల అనునిత్యం తలనొప్పితో బాదపడుతున్నవ్యక్తి గతరెండు నెలల క్రితం హైద్రాబాబ్లో నిమ్స్ ఆపరేషన్‌చేయించుకున్నాడు మంగళవారం తన తోటికాంట్రాక్ట్ కార్మికులు విషయం తెలుసుకొని తమ వంతుగా 25 వేల నూట ఒక రూపాయిని వితరణగా ఏజీఎం రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు అనంతరం ఏజయం మాట్లాడుతూ అనారోగ్య పాలైన కాంట్రాక్ట్ కార్మికునికితన ఖర్చులనిమిత్తం 50000101? ఆపరేషన్ ఖర్చుల కింద ఇచ్చి పంపించాడు.రెక్కాడితేగాని, డొక్కాడని తన కుటుంబము అధికపరిస్థిచాలా ఇబ్బందుల్లో ఉందని తనకు మీన వంటుగాసహాయం చేయ్యలని ఏ జి ఎం రామక్రిష్ణ డి వై ఎస్ సి అచ్చుతరామయ్య సూపర్ వైజర్ మాట్టి శ్రీనివా-స్ కాంట్రాక్ట్ సూపర్ వైజర్ గూడెల్ల యాత్రమ్మమరియు వాటర్ సప్లి%ణూ=% వర్కర్స్ ఇబ్బందిని తెలియచెయ్యగానే స్పందించి ఈ రోజున బాదితుడు వేడాదిసంపత్ తన శ్రీమితికి 25000 వేలు అందచేసి మానవతను చాటుకున్నారాని అంతేకాకుండాసంస్థను నమ్ముకొనివిశ్వాసముతో బాధ్యతతో పని చేసిన వారినిమేము ఇదే విధంగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ని, ఇబ్రహీమ్‌విజయ్, ఓదేలు, సుబ్బారావు రవి తోటి కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన ముద్దుబిడ్డ ప్రసన్న హరికృష్ణ గౌడ్ ను గెలిపించండి

బీఎస్పీ జిల్లా కార్యదర్శి కాంపల్లి బాబు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు



బహుజన్ సమాజ్ పార్టీ బలపరిచిన బీసీ బిడ్డ మెదక్ ఆదిలాబాద్ కరీంనగర్ నిజాంబాద్ పట్టభద్రుల అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గౌడ్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాటకారి సాయన్న ముదిరాజు లకు పట్టభద్రులు టీచర్లు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి కాంపల్లి బాబు అన్నారు మంగళవారం ఎలిగేడు మండలం శివ పల్లి నర్సాపూర్ ఎలిగేడు సుల్తాన్పూర్ గ్రామాల్లో బద్రులు టీచర్లను కలిసి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ పేద కుటుంబం నుండి ఉన్నత చదువులు చదివి అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి నిరుద్యోగ టీచర్ల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తులు ప్రభుత్వాన్ని నిలదీసి సమస్యలను పరిష్కరించే దమ్మున్న ప్రసన్న హరికృష్ణ గౌడ్ యాటకారి సాయన్నలకు ఓట్లు వేయాలని కోరారు నిరుద్యోగుల గొంతును శాసనమండలిలో వినిపించేందుకు తన 19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి బహుజన వర్గాల ఆశాకిరణంగా నిలబడ్డ వీరిని బహుజన పట్టభద్రులు బహుజన టీచర్లు గెలిపించాలని కోరారు విద్యను వ్యాపారం చేసి మధ్యతరగతి పిల్లల తల్లిదండ్రుల రక్తం తాగి కోట్ల రూపాయలు చేసిన అగ్రవర్ణ పార్టీల అభ్యర్థులు ఒకవైపు బహుజన వర్గాలను చైతన్యం చేసి పట్టభద్రుల టీచర్ల సమస్యలను పరిష్కరించేందుకు వస్తున్న బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన బహుజన బిడ్డలు ఒకవైపు మేధావి వర్గం అని చెప్పుకునే పట్టభద్రులు టీచర్లు ఎవరికి ఓటు వేస్తారో నిర్ణయం తీసుకునే సమయం ఆసన్నమైంది అన్నారు బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి మాజీ బీఎస్పీ యక్షుడు రాజు పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బొంకూరి దుర్గయ్య ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిన్ రంజిత్ సీనియర్ నాయకులు నంబయ్య ఇరగరాల సాగర్ లు పాల్గొన్నారు

## జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

పలు స్వచ్ఛంద సేవ సంస్థలలో పాల్గొంటున్న గణపురం మహేందర్ ముదిరాజ్

బీజేవైఎం మహేశ్వరం మండల్ వైస్ ప్రెసిడెంట్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరిశ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన... గణపురం మహేందర్ ముదిరాజ్. పలు స్వచ్ఛంద సేవ సంస్థ కార్యక్రమాలలో పాల్గొంటూ... పేదింటి ఆడపడుచులకు.. అండగా ఉంటూ... ప్రజల్లో ఒక్కడిగా మమేకమై అందర్నీ కలుపుకొని వెళ్తున్నటువంటి యువ నాయకుడు గణపురం మహేందర్ ముదిరాజ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం...

## శేరిలింగంపల్లి ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ శివరాత్రి శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 25 (ప్రజాగొంతుక): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. శివరాత్రి రోజున భక్తి శ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని సిఎం అన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని కోరారు. మహాశివుని కరుణాకటాకాలు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.లయకారునిగా, అర్ధనారీశ్వరునిగా, హిందువులు కొలిచే ఆ మహదేవుని దీవెనలతో అందరి జీవితాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాంక్షించారు

## ఘనంగా బీహెచ్ఈఎల్ 2000 బ్యాచ్(సిల్వర్ జూబ్లీ) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.....




శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 25 (ప్రజాగొంతుక): జెడ్పిహెచ్ఎస్ బీహెచ్ఈఎల్ 2000 బ్యాచ్ విద్యార్థులు... 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ"" కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అప్పుడు పాఠాలు నేర్పించిన టీచర్లు అందర్నీ పిలిచి శాలువాలు, పూలదండలు, మొక్కలు,, మెమొంటో లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టీచర్లందరూ విద్యార్థుల తీరును చూసి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మా విద్యార్థులు మరింత పైకి ఎదగాలని, మరిన్ని గొప్ప గొప్ప ఆశయాలను పూర్తి చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. విద్యార్థులు ఆటపాటలతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థుల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఎల్ జడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల తో పాటు పలువురు పాల్గొన్నారు...

## నాగారం ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో స్వచ్ సర్వేక్షన్ అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 25, నాగారం ప్రతినిధి.




మేడ్చల్ జిల్లా, నాగారం పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషన్ అధ్వర్యంలో నాగారంలోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్లో స్వచ్ సర్వేక్షన్ అవగాహన సదస్సు నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ స్వచ్ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగస్వామి అయ్యి చెత్త, ప్లాస్టిక్ రహిత పురపాలక సంఘంగా తీర్చిదిద్దుటకు స్థానిక ప్రజలందరు కృషిచెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమములో కమిషనర్ ఎస్ . భాస్కర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధర్శనం రఘు, డిఆర్‌సిసి కన్సల్టెంట్ కార్తీక్, మహిళా స్వశక్తి సంఘాలూ, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన... కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 25 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (రామవరం)




టీవీ అవగాహన పై సందర్భంగా రామవరం 7%అశీ%. బజార్లి లో మంగళవారం అవేర్నెస్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు వైద్యాధికారి ఈ రాము. కృష్ణవేణి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ......ఈ క్రింది లక్షణాలు వుంటే (క్షయ) వున్నట్టుగాలి చెప్పవచ్చు అని ప్రజలకు తెలియ చేశారు. లిముఖ్యంగా షుగర్ వున్న వాళ్లు ఈ పరీక్షలను చేయించు కోవాలని చెప్పారు. 1) 2 వారాల కు పై బడి దగ్గు వస్తున్న / అప్పుడు తెమడ పడుతున్న/ఆ తెమడ లో రక్తం పడుతున్నాలి. 2)రాత్రిళ్ళు చలితో జ్వరం వస్తున్న 3)ఆకలి లేకపోయినా4)బరువు తగ్గుతున్నా5)దగ్గినప్పుడు చాతి నొప్పి వస్తున్న 6) నీరసము గా వుంటున్నా ఈ పై లక్షణములు వుంటే వాళ్లకు తప్పకుండా తెమడ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు అంతేకాకుండా ఎండాకాలంలో తప్పనిసరిగా ఎండల్లో వెళ్లాల్సివస్తే తలకు క్యాప్ గాని ధరించాలి అని (లేదా) గొడుగును వెంట తీసుకొని వెళ్ళాలి/ ఒక వాటర్ బాటిల్ దగ్గర ఉంచుకోవాలి/ మసాలా ఫుడ్, కారాలు ఎక్కువ ఉన్న ఫుడ్లు , నూనె వస్తువులు ఎక్కువగా తినకూడదు/ నీళ్లు ఎక్కువ తాగాలి / ఎక్కువగా తెల్లని,కాటన్ దుస్తులు ధరించాలని తెలియ చేయటం జరిగింది. ఒకవేళ ఎండలో వెళ్లాల్సి వస్తే ఉదయం 10 %ఖుఎ% లోపే బయటికి వెళ్లి వచ్చేయాలి (లేదా) సాయంత్రం నాలుగున్నర గంటల తర్వాతనే బయటికి వెళ్లాలని తెలియజేశాము. గర్భిణీస్త్రీలు, పసిపిల్లలు, ముసలివారు, బాగా అనారోగ్యంగా వున్న వ్యక్తులు ఎండాకాలంలో ఎక్కువగా బయట తిరగకూడదు అని తెలియజేయడం జరిగింది. అటులనే కూల్ డ్రింక్స్ తాగకూడదని, నీరు,కొబ్బరి నీళ్లు ఎక్కువ తాగాలని, సీజన ఫ్రూట్ లు తినాలని మొదలగువిషయాలను తెలిపారు . ఈ కార్యక్రమంలో కె. పద్మ ,కె సుస్మిత ఏఎన్ఎమ్స్ , ఏ డబ్ల్యు టి ఎస్ ఎస్ మరియు భవాని,రాజమణి (ఆశాలు)లి మొదలగు వారు పాల్గొన్నారు.




## పట్టభద్రుల పోస్టల్ బ్యాలెట్126.మందికి 94.మంది తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు జిల్లా కలెక్టర్. ఆశీష్

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.

మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల నియోజక వర్గం కామారెడ్డి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటెషన్ కేంద్రంలో 94 మంది తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం జిల్లాలో 126 మంది దరఖాస్తు చేసుకోగా రెండు రోజుల వ్యవధిలో 94 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 25:



మెదక్,కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి మద్దతుగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సూచన మేరకు మండల కేంద్రమైన శివంపేటలో ఓటర్లను కలిసి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేని ప్రభుత్వ ఉద్యోగాలు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం కేవలం 13 నెలల్లోని 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన సంగతి గుర్తుచేస్తూ మరిన్ని ఉద్యోగాల కల్పన కొరకు అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఓటర్లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, బిజిలిపురం సత్తయ్య, వంజరి గౌరీ శంకర్, కములయ్య గారి వెంకటేష్, బాసంపల్లి ప్రభు లింగం గౌడ్,దేవనబోయిన కృష్ణ ,మెతుకు మల్లేష్, కమ్మరి ఆచారి, వడ్రె మల్లేష్ యాదవ్,షేక్ అలీ,బిస్కుందు నాగేష్, వజ్జె నాగేష్, ఇసారపు రాజు గౌడ్,శ్రీనివాస్ గౌడ్, లస్కరి ఆంజనేయులు, బిస్కుందు సంతోష్ కుమార్,మహమ్మద్ షబ్బీర్ పాషా, మహేష్ యాదవ్, మ్యాస నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## వై. అశోక్ కుమార్ ను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపిద్దాం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 25:



టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి ఈ నెల 27 గురువారం నాడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో నిజాయితీ పరుడు ఉపాధ్యాయునిగా టిపి టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన వై.అశోక్ కుమార్ కు మొదటి ప్రాధాన్యత ఓటు నమోదు చేయాలని వెంకట్ రామ్ రెడ్డి గారు పిలుపు ఇచ్చారు. అశోక్ కుమార్ తెలంగాణ ఉద్యమ సమయం లో కూడా జేఏసీ చైర్మన్ గా వ్యవహరించారని ఉపాధ్యాయుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కల వ్యక్తి అని ఆయనను గెలిపిస్తే తప్పకుండా సమస్యల పట్ల మండలిలో గళం విప్పుతాడని దయచేసి మొదటి ప్రాధాన్యత ఓటు వై.అశోక్ కుమార్ గారికి ఇవ్వాలని టిపిటిఎఫ్ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు ముత్యాలు గౌడ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్,ఉపాధ్యాయ పత్రిక మాజీ ఎడిటర్ పురుషోత్తమశర్మ, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు, మండల ప్రధాన కార్యదర్శి వరగంటి సంతోష్ కుమార్ సభ్యులు జీవారత్నం లు పాల్గొన్నారు.

## భూమి మరియు నీరు...

ప్రజా గొంతుక న్యూస్
గుర్రంపోడు..

భూ తలంపై
భగవంతుడు
సృష్టించిన
సహజ వనరు" నీరు"
సాగిస్తున్న సమపాళ్ల
ముత్యపు మనుషులపై
వర్ణించలేని
విలువని సంతరించుకున్న
భూమికి ఇరువైపులా
ఆవరించిన
నీళ్ల కుటీరాలు
నోచుకునే
నిజాలపై ముసురు లాంటి
తుఫానుల సంధిస్తున్న
అక్షరాల చినుకులు
సముద్రమంతటి
సబ్జెక్టును సంక్షిపకరించే
సంయమనం
ఓర్పును బల్లపరుపుపై
ఒదిగిన ఎర్రని నేలలు తీరును
నీరునే అక్కున
చేర్చుకునే నిర్మోహమాటం లేని
నీయ%శీ%తలను
మించిన సహజ వనరు
నిచ్చెన మెట్ల గూడు" భూమి"
నరుని చూపుకు
అందని నలుదిక్కుల
సంతరించిన
నీటి చుక్కను
జీవ చక్రం
చట్రంలో చెలిమిలా
చలాకి కుండల తీరుల
సేదదీరుస్తున్నజి
సేవ అమోఘమి
సొగసిన తీరు
ఎత్తిపోతల
ఎత్తయిన వంతెనల
వనరుపై సృష్టించిన
ప్రకృతి జాడలు
ప్రయోగ కరమే
ఉష్ణోగ్రతల భేదాలపై
గనీభవించిన
గణనీయమైన
మార్పులకు సంకేతం
సంగమాల పేరుతో
సంఘాలుగా ఏర్పడి
సాగించిన
దైవత్వం పై మోగిన
మేళాలే మహా
కుంభమేళాలే
శ్వాస అనే సాగునుకు
తడుల రూపంలో
దాహం దేహానికి
ప్రముఖమే
ప్రత్యక్ష ఇంధనం
మూల వనరుగా
మేలైన గూడుల
గమ్యము భూమేనని
భాగాలతీరుతో
మనిషికి బానిసైన
బహుళ పోషకాల
బాగోగులను అందించే
కొంగును పంచి
కోసమెరుపు
మేలైన పోషకం వంతుల
దాతృత్వాన్ని దరిచేరే
నడిచేటి నాణ్యమైన వాగులు
భూమి మరియు
నీటి ఆలింగనాల
అర్థాలు అర్థవంతమైన
పద్ధతుల
ప్రచారాలు ప్రయోగాలు
పల్లె నుండి పట్నం వరకు
పిలిచే పిలుపులు
ప్రయాణపు దారులు
పరిత్యజించి
వర్ణనలు వింతలే
విలువగల ప్రతి ఘర్షణ
ప్రకృతి ప్రళయమే
సహజ సిద్ధమైన భూమి
భూతలం ఆదరించిన
ప్రతి వనరు
ప్రయోగమే పొదుపుగా
పొందికైన పద్ధతులతో
పొంచి ఉన్న
రాబోయే తరాలకు
తరగని చేరపని
చెరసాల చేకూరాలి
దరిచేరాలి
దాహార్తిని తీర్చే
సహజమైనజి
సరిలేని
సమాజపు ఆకృతి
పరిమాణాలపై
మేలైన శోధన
పరిశోధన పరాక్రమం
ప్రతిబింబించాలి
ప్రతి చుక్కను
ఆలింగనము చేసే
ఆదరువు పొరల
పోలిమరల పొందికల
నిండైన స్వభావం
పరిణయాల
అభివృద్ధిపై
సుగుణాల సంస్కృతిపై
జీవి శ్వాసకు
దరిచేరే దరులపై
దర్జాగా దాహార్తిని
దోసిట్లలో పోసిన
నీళ్లలా వదిలిన
వాక్యాలు!! వాక్యాలు!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



## మద్దికుంట జాతరకు విచ్చేస్తున్న భక్తులకు స్వాగతం.



ప్రజాగొంతుక రామారెడ్డి. ప్రతినిధి. కామారెడ్డి జిల్లా రామిరెడ్డి మండలం వెలిసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా సర్వం సిద్ధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ప్రధాన పూజారి ప్రభాకర్ పంతులు మరియు ఆలయ చైర్మన్ లచ్చి రెడ్డి తెలిపారు. భక్తులకు ఎలాంటి అ సౌకర్యం లేకుండా తగిన ఏర్పాట్లు ఆలయ అభివృద్ధి కమిటీ. మరియు గ్రామ అభివృద్ధి కమిటీ కలిసి పూర్తి ఏర్పాట్లు చేశారు..

రవాణా సౌకర్యం

కామారెడ్డి టీజీ ఆర్టీసీ డిపో వారు కామారెడ్డి పాత బస్టాండ్ నుండి మద్దికుంట టెంపుల్ వరకు దాదాపు గా భక్తుల రవాణా సౌకర్యం కొరకు పది నుండి పదిహేన్ బస్సులు ఏర్పాట్లు చేశారు. అని ఆలయ పూజారి ప్రభాకర్ తెలిపారు.

ఆలయ చరిత్ర

మద్దికుంట లో వెలిసిన శ్రీ స్వయంంబు శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ని త్రేత యుగం లో శ్రీ రాముడు అరణ్య వాసం చేసినప్పుడు ఈ ప్రాంతం లో కొద్దీ సేపు సేద తిరడం కోసం ఇక్కడ ఆగినట్లు చరిత్ర చెపుతున్నద్ది శ్రీ రాముడే స్వయంగా శివ పూజ చేసుకోవడం కొరకు ఇక్కడ ఒక్క జల బుగ్గ ను తవ్వి నీళ్లు తెచ్చి శివ పూజ చేసినట్లు. ఆలయ చరిత్ర గాని గ్రామస్తులు గాని చెప్తారు. ఎంతటి. ఎండ కాలంలో అయినా జల బుగ్గ ఎండి పోదు అప్పటి నుండి ఇప్పటి వరకు శ్రీ బుగ్గ రామ లింగేశ్వర స్వామి కి అ జల బుగ్గ లో నుండి నీటిని తెచ్చి అభిషేకం చేస్తారు ఇలా మద్దికుంట గ్రామ దట్టమైన అడవి లో వెలిసిన శ్రీ స్వామి వారికీ ప్రతి మహాశివా రాత్రి కి శివ కల్యాణం ఎంతో కన్నుల విందుగా జరుగుతుంది

## మల్లికార్జున జాతర, ఎల్లమ్మ కళ్యాణం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 25:మెదక్ జిల్లా.శివంపేట్ మండల్ పాంబండ గ్రామంలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న శ్రీ మల్లికార్జున జాతర మహోత్సవంలో మరియు ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నగారు, శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అన్నగారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, శివంపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పాంబండ గ్రామస్తులు, ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది



# మృతుడి కుటుంబానికి బాల్యమిత్రుల సహకారం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 25: మెదక్ జిల్లా.శివంపేట మండలం లోని పెద్ద గొట్టుముక్కల గ్రామానికి చెందిన కొత్తల శ్రీకాంత్ ఇటీవల మృతి చెందాడు.ఈ విషయం తెలిసిన చిన్ననాటి మిత్రులు ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చారు.శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు రూపాయలు 20 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నవీన్, గేన బోయిన రాజు, కొత్తల మల్లేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# టిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదును పెద్దపల్లి జిల్లాలో మంగళవారం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ సభ్యత్వం స్వీకరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వల్లాల జగన్ హాజరై సభ్యత్వాలను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. జిల్లాలోని జర్నలిస్టులు మార్చి 25 తేదీలోపు సభ్యత్వాలను స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి,జిల్లా కార్యదర్శి సుంక మహేష్, రవి, సాగర్,సాబీర్ పాషా, శోభన్,ప్రభాకర్ స్వామి లతో పాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# చాక్ పీస్లపై 109 శివలింగాలు చెక్కిన ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ మహాశివరాత్రి పర్వదినాన మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని చాక్ పీస్ లపై 109 శివ లింగాలను. చెక్కి అబ్బురపరిచారు,ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ, మహాశివరాత్రిని పురస్కరించుకొని దాదాపు 10 గంటల శ్రమించి తయారు చేసి ప్రజలకు తన సూక్ష్మ కళద్వారా శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగిందని అన్నారు అదేవిధంగాఒక సెంటీమీటర్ ఎత్తు ఉన్నటువంటి మరియు ఒక సెంటీమీటర్ వెడల్పున్న చాక్ పీస్లపై 109 శివ లింగలను సంత్బరింగ్ ఆర్ట్ ద్వారా గుండుపిన్ను సహాయంలో చెక్కి తయారు చేయడం జరిగిందని చాక్లెట్తో పాము, పెన్సిల్ గ్రాఫైట్పై 4 మిల్ల 2003 మీటర్ల ఎత్తు ఉన్న శివలింగం, క్యారెట్తో, బంగాళ దురుతో వివిద ఎత్తులతో శివలింగాలను కార్వింగ్ ఆర్ట్ ద్వారా తయారుచేసి నట్లు తెలిపారు.గతంలో కూడా చాక్ పీస్ పై వినిద ఆకృధులనుగీసి తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, తెలంగాణ బుక్ఆప్ రికార్డు ఆర్ హెచ్ ఆర్ వరల్డ్ రికార్డు తో పాటు సృజనపత్ర కళారత్న, ఉత్తమ కళాకారుని రివార్డులు పలువురి. ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నామని అన్నారు, అదేవిధంగా ప్రభుత్వం మాలాంటి కళాకారులకు చేయితనిస్తే మరి ఇంకా ముందుకు వెళ్తామని ఇంకెన్నో అద్భుతాలు చేయగలుగుతామని తెలిపారు.



# నరేందర్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో పట్టభద్రులను కలిసి ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వూట్కూరి కి మద్దతుగా సీరియల్ నెంబర్ 2పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెద్దపల్లి గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో నిరుద్యోగులకు, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందన్నారు.రానున్న రోజుల్లో నిరుద్యోగులకు అనేక ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికను సీఎం రేవంత్ సిద్ధం చేస్తుందన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.పట్టభద్రులు సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతు ప్రకటించారు అని అన్నారు, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ,స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరామణరావు , ఎంపీ వంశీ కృష్ణ నాయకత్వంలో ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో చింత్తిరెడ్డి విజేందర్ రెడ్డి ,కాసారపు శ్రీనివాస్, గాజుల శివశంకర్, అమ్ముల బిక్షపతి, గుండేటి మహేందర్, అట్టేపల్లి రాజు, అట్టేపల్లి మధు, అసరి అనిల్, తోట్ల ఉదయ్, ఈద పవన్ ,కొండల్ రెడ్డి తుమ్మల మల్లయ్య, బండి ఐలయ్య అసరి ఎర్రయ్య, మద్దెల గట్టు యాదవ్ , తుమ్మల సదయ్య, మకోటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకాక్ లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుండేటి మధు యాదవ్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పై అభిమానంతో బ్యాంకాక్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.వారు రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారాయణపూర్ మాజీ ఉపసర్పంచ్ ఎరవెల్లి రామారావు,అవిరినేని ప్రవీణ్ రావు, సంపత్,శివ,మధు, తదితరులు పాల్గొన్నారు.



# సిద్దుల గుట్టలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు



ప్రజా గొంతుక బచ్చునపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవ టూరు గ్రామంలోని శ్రీ స్వయంభు సిద్దేశ్వర స్వామికి కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి .చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న , ఆలయ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి తో కలిసి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వర్చన, మంత్రపుష్పం,రుద్రాభిషేకం,మంగళ హారతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ... నేడు జరగబోయే శివపార్వతుల కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు జరిగాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కనులారా వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, సూత్రపు రామకృష్ణ, వల్లాల సత్యనారాయణ, పెనువెల్లి వెంకటేశ్వర్లు, మంతపురి రాములు గౌడ్, కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇర్ల శివరాములు, కీసరి రమేష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి. నాయకులు జిల్లా సందీప్.మాజీ సర్పంచ్ గిద్దల రమేష్. నీల రమేష్. బొట్టు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎద్దుగూడెంలో ఘనంగా మహా చండీయాగం...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట శివారు గ్రామం ఎద్దుగూడెంలో... మంగళవారం భక్తాంజనేయ భక్తుడు గురు స్వామి ఎద్దు ప్రభాకర్ ఆధ్వర్యంలో... శ్రీ ఆంజనేయ చండీయాగం... (230 మంది జంటలు) దంపతులతో ఘనంగా నిర్వహించారు. అనంతరం గురుస్వామి ప్రభాకర్ మాట్లాడుతూ... గత ఏడు సంవత్సరాలుగా ఈ చండీయాగం నిర్వహిస్తున్నామని యాగంలో పాల్గొన్న వారికి ఆ దేవుడు ఎప్పుడు అండగా ఉంటాడని... ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 25వ తారీకు నాడు ఈ చండీయాగం నిర్వహిస్తామని అన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలు దిక్కుల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని... వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.



# సిద్దేశ్వరుడి కళ్యాణానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కోడవటూరు గ్రామం స్వయంభు సిద్దేశ్వర స్వామి సిద్దులగుట్ట మహా బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డికి మాజీ సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు. సందర్భంగా బుధవారం రోజు రాత్రి శివపార్వతుల కళ్యాణ మహెూత్సవానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి రానున్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు, సామాజికవేత్త చల్ల శ్రీనివాసరెడ్డి ,ఎంపిటిసిల పోరం మండలం మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్, ఈదులకంటి ప్రతాపరెడ్డి, ఎండి షబ్బీర్, తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి గ్రంథాలయమున కు ప్రముఖ దాతలు రెండు కూలర్ల వితరణ.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం తాతగుడి సెంటర్లో ఉన్న శాఖా గ్రంథాలయం నకు భద్రాద్రి ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్ ఐటీసీ కాంట్రాక్టర్ హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు గ్రిన్ భద్రాద్రి వారు విద్యార్థులు,స్థానికులు లైబ్రరీ లో ప్రశాంతంగా గ్రంథ పఠన చేయుటకు మరియు వేసవి నీ ద్రుష్టి లో ఉంచుకొని చల్లదనం కోసం రెండు కూలర్స్ చెరో ఒకటి వితరణ చేయటం జరిగినది.ఈ సందర్భ%శీ%గా గ్రంథ పాలకులు జాని మాట్లాడుతూ గ్రంథాలయం నకు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివి అడిగిన వెంటనే స్పందించిన పాకల దుర్గాప్రసాద్ కి గోళ్ల భూపతి రావు కి ధన్యవాదాలు తెలిపారు.వీరు చేస్తున్నా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని భద్రాద్రి వాసుల తరుపున విజ్ఞప్తి చేస్తున్నాను.ఈ కార్యక్రమంలో దాతలు లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ తనవంతుగా సేవా కార్యక్రమాలు చేయటం లో వున్న ఆనందం మరే ఇతర వాటిలో ఉండదని, పేదలను అనారోగ్యాలను నిరాశ్రయులను ఆదరించటం మా భాద్యతగా నిర్వహిస్తున్నామని భవిష్యత్తు లో ఇంకా ఈ గ్రంథాలయానికి కా వలసిన సహయ సహకారాలు అందిస్తామని తెలియచేశారు.ఈ సమావేశానికి కృష్ణార్జున రావు,భూషణ్ రావు,కడాలి నాగరాజు,నాగేంద్ర ప్రసాద్, బిర్రు సుధాకర్( దుర్గా స్వీట్స్), విజయ గోపాల్ మరియు పుర ప్రముఖులు విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.